# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 28-02-2024 | సంపుటి: 16 సంచిక: 343 పేజీలు: 12 వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పతంజలిపై సుప్రీం ధిక్కార నోటీసులు జారీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి27: రామ్‌దేవ్ యాజమాన్యంలోని పతంజలి ఆయుర్వేదం, దాని మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ తమ ఉత్పత్తులపై ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనలకు వ్యతిరేకంగా ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు సుప్రీంకోర్టు ధిక్కార నోటీసు జారీ చేసింది.

మిగతా 2లో..

## ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా అమలు చేయాలి

**లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీష్**



హైదరాబాద్,ఫిబ్రవరి27: కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంను ఉచితంగా అమలు చేయాలని, లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని

మిగతా 2లో..






## మరో రెండు గ్యారెంటీలకు
# శ్రీకారం

**అమల్లోకి వచ్చిన గృహజ్యోతి, 500కే సిలిండర్ పథకాలు**

### సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం

### సోనియా మాట ఇస్తే శిలాశాసనమన్న రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి27: కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవెళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్

మిగతా స్టేట్ రౌండప్ లో

## త్వరలోనే మెగా డిఎస్సీ

- భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
- రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచాం
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి27: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నిర్వహించిన'జనజాతర' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన మాదిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో అణిచివేతకు గురైన అందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని సీఎం రేవంత్


మిగతా స్టేట్ రౌండప్ లో

## 1న చలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పిలుపు

**కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం**

- కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్
- మరమ్మత్తులు చేయాల్సింది పోయి విమర్శలతో కాలయాపన
- తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరో మార్గం లేదు
- బిఆర్ఎస్‌ను బద్నాంచేసే క్రమంలో రైతుప్రయోజనాలకు దెబ్బ

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి27: కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప ÷-రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని

మిగతా స్టేట్ రౌండప్ లో

## తెలంగాణలో ఎండిపోతున్న పంటలు కాపాడాలి

కర్నాటకతో మాట్లాడి నీటిని విడుదల చేయించాలి

మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన

నల్లగొండ,ఫిబ్రవరి27: గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలోనే ఆల్‌టైమ్ అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని.. ప్రస్తుతం దురదృష్టవశాత్తు వర్షాలు లేవని.. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయని

మిగతా 2లో..

## తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ

బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి 27: తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్‌ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు

మిగతా 2లో..





## ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా భారత్

దేశ సముద్ర బలాన్ని పెంచడంపై దృష్టి

దక్షిణ ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడానికి కృషి

ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు శంకుస్థాపన




తిరువనంతపురం,ఫిబ్రవరి27: ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఆయన కేరళతో పాటు తమిళనాడులో పర్యటించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరళలోని కొచ్చిలో రూ. 4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ వద్ద 310-మీటర్ల పొడవు గల

మిగతా 12లో..

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

మార్చి 11వ తేదీతో నామినేషన్ల స్వీకరణ

**మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు**

హైదరాబాద్,ఫిబ్రవరి27: తెలంగాణలో మరో ఉపఎన్నికకు రంగం సిద్ధమయింది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలయ్యింది. మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనుండగా.. అదే రోజు నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మార్చి 11వ తేదీతో నామినేషన్ల స్వీకరణ గడువు

మిగతా 2లో..

## ఓటుకు ఆధార్ తప్పనిసరి కాదు

స్పష్టం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27: ఓటర్ నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆధార్ కార్డు లేకపోతే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించకోకుండా ఆపబోమని తృణమూల్ కాంగ్రెస్ బృందానికి స్పష్టం చేసింది. ఓటరు గుర్తింపు కార్డు, లేదా ఏ ఇతర చెల్లుబాటు అయ్యే వ్యక్తిగత గుర్తింపు కార్డులతో ఓటు వేసేందుకు అనిమతిస్తామని హామీ ఇచ్చింది. పశ్చిమ బెంగాల్

మిగతా 2లో..

## బండి ప్రజాహితయాత్రలో
# ఉద్రిక్తత

- బిజెపి యాత్రను అడ్డుకున్న కాంగ్రెస్
- ఇరు పార్టీల మధ్య పరస్పర ఘర్షణ
- పోలీసుల రాకతో చల్లారిన వాతావరణం
- రాముడిని అవమానిస్తే ఊరుకుంటామా ?

**మంత్రి పొన్నం తీరుపై మండిపడ్డ బండి సంజయ్**




సిద్దిపేట,ఫిబ్రవరి27: బీజేపీ నేత బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్ర సిద్దిపేట చేరుకోగా.. అక్కడ కాంగ్రెస్ శ్రేణులకు, బీజేపీ శ్రేణులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామంటూ కాంగ్రెస్ శ్రేణులు

మిగతా 2లో..

## తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్లవద్ద 144 సెక్షన్

హైదరాబాద్,ఫిబ్రవరి27: నేటనుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు

మిగతా 2లో..

# సంపాదకీయం

## రాజకీయ అవినీతిపై పక్షపాతధోరణి !

ఎన్నికల వేళ ఏ పార్టీ నాయకులైనా తము చెప్పదల్చుకున్నది.. మాత్రమే చెబుతారు. తాము ఘనంగా పాలించామని చెప్పుకుంటారు. తాము ప్రజలకు అంతా మంచే చేశామని చెబుతారు. అయితే అది నమ్మి మనమంతా గుడ్డిగా ఓట్లు వేస్తే మరో ఐదేళ్లు ఓడిపోవాల్సిందే. గత 75 ఏళ్లుగా జరుగుతున్న తంతు ఇదే. అందుకే ప్రజలే నాయకులకు ఎజెండా సెట్ చేయాలి. సమస్యలేమిటన్నది గ్రామాల వారీగా గుర్తించి ప్రకటించాలి. తాగుసాగునీటి సమస్యలు మొదలు, నిరుద్యోగం, విద్య,వైద్యరంగాలు, పన్నుల వ్యవస్థ తదితర అంశాలపై ప్రజలు చర్చించాలి. అవసరమైతే సమస్యల గురించి తెలుసుకుని చర్చించాలి. నిజానికి రాష్ట్రాల్లో అధికారం వెలగబెట్టిన వారు కానీ, దేశంలో అధికారం వెలగబెట్టిన వారు కానీ ప్రజల సమస్యలపై శ్రద్ద పెట్టడం లేదు. దేశ ప్రజల సమస్యలపై అధికారంలో ఉన్న బిజెపి చిత్తశుద్ధి ప్రవర్తించడం లేదు. అవినీతిపై యుద్ధం అంటూ వందకోట్ల లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేశారు. కానీ ఏడాదైనా కవిత విషయంలో చర్యలు లేవు. నిజంగానే అవినీతి జరిగివుంటే సిబైకి స్వేచ్ఛ ఇవ్వాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న మోడీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. రైతుబంధులో అవినీతి జరిగింది. మిషన్ కాకతీయలో భారీ అవినీతి జరిగింది. బిజెపి నేతలకు చిత్తశుద్దివుంటే ఈ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్న జగన్‌ను ఇంతకాలం ఎందుకు రక్షించుకుంటూ వచ్చారు. ఇవన్నీ ఇప్పుడు ప్రజలముందున్న ప్రశ్నలు ఏ విషయంలో అయినా అవినీతి జరిగివుంటే తప్పకుండా చర్యలు తీసుకోవాల్సిందే. ఇదే సందర్భంలో అవినీతికి సంబంధించి ఎంతటి వారైనా ఉపేక్షించరాదు. వేలకోట్లు మింగిన అనేకమంది నేతలు, పారిశ్రామిక వేత్తలు, బ్యాంకు రుణాల ఎగవేతదారుల విషయంలో ఇదే వైఖరిని అవలంబించి ఉంటే బాగుండేది. విచారణలో స్వపక్షం, వ్యతిరేక పక్షం అన్న రీతిలో వ్యవహరించడం నయవంచన తప్ప మరోటి కాదు. లిక్కర్ కేసే కాదు..అవినీతి కేసులన్నింటినీ విచారించాల్సిందే. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వారు ఎంతటి వారైనా బోనులో నిలబెట్టాల్సిందే. ప్రధానంగా రాజకీయ అవినీతిని దునుమాడాల్సిందే. రాజకీయాలను అడ్డం పెట్టుకుని ప్రజాధానం లూటీ చేసేవారు మళ్లీ పోటీచేయకుండా చూడాలి. బ్యాంకులకు రుణాలు ఎగవేసి దర్జాగా తిరుగుతున్న వారు ఎందరో ఇంకా దేశంలోనే ఉన్నారు. వారి చిట్టా తీయాల్సిందే. ఇకపోతే బిజెపికి అధికారం మీద ఉన్న యావ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కానరావడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంపిసీట్లు తమవే అంటూ రంకెలు వేస్తున్నారు. నిజానికి రెండు తెలుగు రాష్ట్రాలకు బిజెపి ఒరగబెట్టిందేమీ లేదు. అలాగే నిధులకు సంబంధించి రాజ్యాంగానికి అనుగుణంగా నెరవేర్చాల్సిన బాధ్యతను కూడా చేయడం లేదు. విభజన సమస్యలను వదిలేశారు. మరి ఏం చేశారని బిజెపికి ఎంపి సీట్లు ఇవ్వాలో ఇక్కడి నేతలు చర్చించాలి. కేవలం కెసిఆర్ అవినీతి, జగన్ అక్రమాలు అంటూ చేసే విమర్శలతో ప్రజలకు సంబంధం ఏమిటో చెప్పాలి. అలా అయితే కేంద్రంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. వారి అవినీతి గురించి తెలిసీ మిన్నకుండడం కూడా దేశద్రోహంగానే పరిగణించాలి. డబుల్ ఇంజిన్ అంటూ ఊదరగొడుతున్న వారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో పాలనపై చెప్పగలుగుతారా అన్నది ఆలోచన చేయాలి. అందుకే బిజెపి నేతల తీరు ప్రజలకు స్వాంతన కలిగించేలా లేదు. ఒకవేళ కెసిఆర్ లేదా జగన్ అవినీతికి పాల్పడితే విచారణ చేయించకుండా ఎందుకు పిట్ట బెదరింపులు చేస్తున్నారో అర్థం కావడం లేదు. గతంలో ప్రగతిభవన్‌లోకి వస్తాం.. ఫాంహౌస్‌లోకి వస్తాం.. మీ సంగతి చూస్తాం.. అంటూ సీఎం కేసీఆర్‌ను,జగన్‌ను బెదరించడం ద్వారా తాత్కాలికంగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టారు. ఇప్పుడేమో కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. నిజంగానే కెసిఆర్ అవినీతికి పాల్పడినట్లు తెలిసిన తరవాత కూడా ఎందుకు ఆధారాలతో బయటపెట్టలేక పోయారో చెప్పాలి. ప్రజలముందు నిలదీసివుంటే బిజెపి నిజాయితీ నిలిచేది. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఎత్తిచూపితే తప్పు లేదు. కానీ వాటికి పరిష్కారం చూపాలి. కేంద్రం ఏం చేస్తున్నదో చెప్పాలి. ప్రాంతీయ పార్టీల పాలనను ప్రశ్నిస్తున్న వారు తాము ఏం చేస్తారో చెప్పలేక పోవడం రాజకీయ వైఫల్యం తప్ప మరోటి కాదు. సమస్యలపై ప్రజల పక్షాలన ఎవరైనా కొట్లాడాల్సిందే. ప్రభుత్వాల తప్పులను నిలదీయాల్సిందే. ఎపిలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రాన్ని నిలదీస్తున్నారు. విభజన సమస్యలపైనా నిలదీస్తున్నారు. వివిధ హామీలు, ఉద్యోగాలు, నీటి పంపకాల పైనా కేంద్రాన్ని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యంలో అవసరమే. అయితే రాష్ట్రం లోని బిజెపి రాష్ట్ర సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీల గురించి కేంద్రాన్ని కూడా ప్రశ్నిస్తే మంచిది. వీటిని ఎందుకు ప్రశ్నించడం లేదు. అంతెందుకు విభజన సమస్యల్లో ఏవైనా ఎందుకు పరిష్కరించరని కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదో అన్నది స్థానిక బిజెపి నేతలు ఆలోచించాలి. కేవలం మోడీని కీర్తిస్తూ..నిత్య జపం చేస్తున్నంత మాత్రాన ప్రజల సమస్యలు తీరాయని అనుకుంటే పొరపాటు. ఆకలి, అధికధరలు, నిరుద్యోగం, విద్య,వైద్యం వంటి సమస్యలపై క్షేత్రస్థాయి అద్యయనం చేసి, మోడీకి వివరించారా అన్నది చెప్పాలి. నిజానికి బిజెపి నేతలు ఎవ్వరూ ప్రజల సమస్యలను ప్రస్తావించే ప్రయత్నం చేయడంలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు, జిఎస్టీ మొదలు, గ్యాస్ భారం, నిత్యావసర ధరలపై ఒక్కమాటా మాట్లాడం లేదు. వీటిని ప్రధాని మోడీతో చర్చించే సాహసం చేయడం లేదు. ఓ జాతీయ పార్టీ అవలంబించాల్సిన రీతి వారిలో ఎక్కడా కానరావడంలేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రజల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళతామన్న లక్ష్యాన్ని ఆయా రాష్ట్రాల బిజపినేతలు ప్రకటించడం లేదు. మోడీ అంతా మంచే చేస్తున్నారని స్వామి భక్తి ప్రకటించి, ప్రజలను వంచించాల్సిన అసవరం లేదు. విశాఖ ఉక్కును తుక్కు కింద అమ్మేస్తున్నారు. ఇక కడప ఉక్కు రావడం కల్ల కాకమరోటి కాదు. బయ్యారం ఉక్కు, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి నేతలు ఎందుకు మాట్లాడరు. ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు. ఎదురుదాడితో సమస్యలను పక్కదారి పట్టించే పార్టీగా బిజెపి నిలుస్తోంది. అధికారం కావాలంటే ప్రజలకు మంచి పనులు చేయాలి. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బిజెపి వైఖరి ఏమిటీ చెప్పి ఓట్లు అడగాలి.

# తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్లు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1,521 మంది; ఫ్లయింగ్ స్క్వాడ్-75 మంది; సిట్టింగ్ స్క్వాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫొటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

## బండి ప్రజాహితయాత్రలో
# ఉద్రిక్తత



మొదటిపేజీ తరువాయి..

వచ్చారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. భారీగా మోహరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాహిత యాత్ర క్యాంపు వైపు రాకుండా నిలువరించారు. బీజేపీ నేతలను సైతం ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు పోలీసులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి బీజేపీ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, హుస్నాబాద్ బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తిని ప్రజాహిత యాత్ర క్యాంపునకు వెళ్లకుండా నిలువరించారు. తమ పార్టీ నాయకుడిని తాము కలిసేందుకు వెళుతుంటే.. అడ్డుకోవడమేంటని పోలీసుల తీరుపై బొమ్మ శ్రీరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను కూడా ప్రజాహిత క్యాంపువైపు వెళ్లనిచ్చేది లేదని పోలీసులు తేల్చి చెప్పారు. ప్రజాహిత యాత్రపై దాడి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ శ్రేణులపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మరోవైపు ప్రజాహిత యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలియడంతో అప్రమత్తమైన బీజేపీ శ్రేణులు.. బండి సంజయ్‌కు మద్దతుగా యాత్ర వద్దకు భారీగా తరలివస్తున్నారు. ఇదిలాఉంటే.. హుస్నాబాద్ నియోజకవర్గం బొమ్మెనపల్లి నుండి రెండోరోజు ప్రజాహిత యాత్రకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. దీంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్రిక్తత కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి నుంచి రెండోరోజు ప్రజాహిత యాత్ర ద్వారా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కు ఇవాళ బండి సంజయ్ చేరుకోనున్నారు. యాత్రను అడ్డుకునేందుకు పట్టణ శివారులో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇదే సమయంలో బండికి స్వాగతం పలకడానికి బీజేపీ శ్రేణులు అక్కడికి భారీగా చేరుకున్నాయి. డౌన్ డౌన్... ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల ప్రతి నినాదాలతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. ప్రజాహిత యాత్ర క్యాంపు వైపునకు కాంగ్రెస్ కార్యకర్తలు రాకుండా, అలాగే బీజేపీ కార్యకర్తలను,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తిని కూడా ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ శివారులో.. హుస్నాబాద్ మండలం రాములపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మంత్రి పొన్నంపై బండి వివాదాస్పద కామెంట్స్ చేశారని హస్తం నేతలు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రోవైపు భారీ బందోబస్తు మధ్య బొమ్మనపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభమైంది. శాంతియుతంగా చేస్తున్న యాత్రను అడ్డుకోవద్దని కాంగ్రెస్? నేతలకు బండి సంజయ్ సూచించారు. తాను ఎవరినీ కించపరిచేలా మాట్లాడలేదని స్పష్టం చేశారు. తాను తప్పుగా మాట్లాడినట్లు భావిస్తే కేసు పెట్టి లీగల్ గా చర్యలు తీసుకోవాలని సంజయ్ సూచించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్? నేతలను బండి హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలను యాత్రకు అనుమతించాలని పోలీసులను బండి సంజయ్ కోరారు. లేకుంటే తానే కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత విమర్శలు చేసిన బీజేపీ నేత, ఎంపీ బండి సంజయ్‌ను భీమదేవర పల్లి మండలంలో తిరుగనివ్వబోమని మండల కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ప్రజాహిత పాదయాత్రకు ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలను చించివేసి, ఆ ఫ్లెక్సీలపై 'కాదు కాదు.. వీడు సన్నాసే' అని రాసి నిరసన తెలియజేశారు. కాగా ఇవాళ సాయంత్రం భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి ఎంపీ సంజయ్ పాదయాత్ర చేరుకోనున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య సవాల్, ప్రతి సవాల్‌గా రాబోయే లోక్‌సభ ఎన్నికలు నిలుస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని, తానే దగ్గరుండి గెలిపిస్తానని మంత్రి పొన్నం అన్నారు. బండి సంజయ్‌ను ఓడగొడతానని పొన్నం సవాల్ విసిరారు. బండి సంజయ్ పొన్నంకు ప్రతి సవాల్ విసిరారు. ఈసారి కూడా తానే గెలుస్తానని, తాను గెలుస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామాకు సిద్ధమా అని బండి సంజయ్ ప్రతి సవాల్ విసిరారు. నా విశ్వాసాలతో రాముడు పేరిట పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడతా, నువ్వు నీ వాదనతో నీ అభ్యర్థిని నిలబెట్టు. నేను ఎంపీ ఎన్నికల్లో ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. మళ్లీ రాముడు, హిందూ ధర్మం గురించి మాట్లాడా. ఒకవేల నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా.? నేనెక్కడ తప్పు మాట్లాడలేదు. వాల్లది వాల్లు.. వాళ్ల అమ్మని అవమానించుకుంటున్నారు. వాళ్ల అమ్మకి పాదాభివందనం కూడా చేస్తాం. ఆపితే ఆగే వాళ్లం కాదు.. ఉరుకునే వాళ్లం కాదు. నేను నా వ్యాఖ్యలకు వందశాతం కట్టుబడి ఉన్నా అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 17కు 17 స్థానాలు గెలవడం ఖాయం. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవా కొనసాగుతున్నది. కరీంనగర్ అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధం. మా ప్రభుత్వం 27 మంది బీసీలను మంత్రులను చేసింది. రేషన్ బియ్యం కూడా నేరుగా లబ్దిదారులకు ఇచ్చే విధానాన్ని తీసుకురావాలని మోదీని కోరారు. ప్రజాహిత యాత్ర ఎవరికి వ్యతిరేకం కాదు. రాముడు, తల్లి అంశాలపై కాంగ్రెస్‌ది అనవసర రాద్ధాంతం. బీఆర్ఎస్ ఇదే విధానం అవలంభించి ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుంది. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తున్నాం అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పతంజలిపై సుప్రీం ధిక్కార నోటీసులు జారీ

మొదటిపేజీ తరువాయి..

తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పంతజలి ఔషధ ఉత్పత్తులను ప్రచారం చేయకుండా కోర్టు నిషేధించింది. అల్లోపతికి వ్యతిరేకంగా తప్పుడు సమాచారానికి సంబంధించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో పతంజలి గ్రూప్ ను అత్యున్నత న్యాయస్థానం నిలదీసింది. తప్పుదారి పట్టించే ప్రకటనలను అస్సలు సహించేది లేదని జస్టిస్ అమానుల్లా స్పష్టం చేశారు. ఐఎంఏ తరపున వాదనలు సీనియర్ న్యాయవాది పీఎస్ పట్వాలియా వినిపించారు. యోగా సహాయంతో మధుమేహం, ఆస్తమాను పూర్తిగా నయం చేయగలమని పతంజలి పేర్కొన్నట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. గత ఏడాది నవంబర్‌లో కోవిడ్ -19 వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా పంతజలి గ్రూప్ క్యాంపెయిన్ నిర్వహించిందని ఆరోపిస్తూ ఐఎంఏ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తులు అహ్సానుద్దీన్ అమానుల్లా, ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సంప్రదింపులు జరపాలని కేంద్రాన్ని కోరింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలను ఎదుర్కోవడానికి కొన్ని సిఫార్సులు చేసింది. పతంజలి ఆయుర్వేదం ఇస్తున్న తప్పుదారి పట్టించే ప్రకటనలు వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కోర్టు అలాంటి ఉల్లంఘనలను చాలా సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేసింది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో అల్లోపతి మందుల వాడకానికి వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలకు ఐఎంఏ దాఖలు చేసిన వివిధ క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న బాబా రామ్‌దేవ్ సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ కేసులను రద్దు చేయాలనే తన అభ్యర్థనపై అక్టోబర్ 9 న కేంద్రం, అసోసియేషన్‌కు నోటీసు జారీ చేసింది.

రామ్‌దేవ్‌పై భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని 188, 269, 504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఐఎంఏ ఫిర్యాదు ప్రకారం రామ్‌దేవ్ వైద్యులు ఉపయోగిస్తున్న మందులకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తదుపరి విచారణను కోర్టు మార్చి 15కు వాయిదా వేసింది.

## ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా
# అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి..

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో హరీష్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. అధికారంలోకి రాగానే, ఎల్‌ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పి.. ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైంది. నో ఎల్‌ఆర్ఎస్ - నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి.. ఇప్పుడు ఫీజు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనం. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో మేం చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్‌ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



## తెలంగాణలో మూడు చోట్ల
# ఫార్మా విలేజెస్

మొదటిపేజీ తరువాయి..

అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్‌ఐసీసీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా - 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.




# మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

ముగుస్తుంది. మార్చి 12న నానేషన్ల పరిశీలిస్తారు. మార్చి 14 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుంది. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ కోటాలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేశారు. బీఆర్ఎస్ ను వీడి.. హస్తం అందుకున్న ఆయన.. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. దీంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. లోక్ సభ ఎన్నికలకంటే ముందే ఇక్కడ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. కాగా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి సైతం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ నుంచి, కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్‌ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీలయ్యారు. గవర్నరర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ లు ఎంపికయ్యారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ దక్కించుకుంటుందా లేక బీఆర్ఎస్ గెలుస్తుందా అన్నది ఆసక్తిగా మారింది.

# ఓటుకు ఆధార్ తప్పనిసరి కాదు



మొదటిపేజీ తరువాయి..

ప్రజలు వేల సంఖ్యలో ఆధార్ కార్డులను డియాక్టివేట్ చేస్తున్నారని తృణమూల్ ఎంపీలు ప్రధాన ఎన్నికల కమీషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ కు ఫిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో తృణమూల్ నేతలు మాట్లాడుతూ ఆర్థికంగా సున్నితమైన ప్రాంతాలపై నిఘా కోసం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని , దీనిపై ఈసీ నిర్ణయం తీసుకుందని, తమ రాష్ట్రంలో ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ ఏర్పాటు కావడం ఇదే తొలిసారి అని తృణమూల్ నేతలు విలేకరులకు తెలిపారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించాయని ఈ సారి అలాంటివి జరగకుండా చట్టానికి అనుగుణంగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని పార్టీ తరుపున వారు సీఈసీని కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రయత్నం చేస్తుంది. బ్యాంకులు, పోస్టాఫీస్ శాఖలో అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. భారతీయ బ్యాంకులు సంఘం, పోస్టాఫీస్ శాఖలతో సోమవారం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.




# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం

## ఎమ్మెల్సీ దేశిపతి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి27: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కూడా పటిష్టంగా ఉండాలి. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను అంచనా వేసుకొని ముందుకు వెళ్దామని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ నియోజకవర్గస్థాయి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.అనంతరం దేశపతి మాట్లాడుతూ..ప్రజలు బీఆర్‌ఎస్‌ను వద్దనుకోలేదు. 39 సీట్లతో చరిత్రలో ఇంత పెద్ద బలమైన ప్రతిపక్షం ఎప్పుడు కూడా లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని సజీవంగా ఉంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో..మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. బండి సంజయ్ గెలుపొంది వేములవాడ నియోజకవర్గానికి ఏమీ ఒరగబెట్టేది లేదన్నారు. ప్రతి కార్యకర్త వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి వినోద్ కుమార్‌ను గెలిపించుకుందామన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అండగా నిలుస్తానని హామీనిచ్చారు.

# తెలంగాణలో ఎండిపోతున్న పంటలు కాపాడాలి

మొదటిపేజీ తరువాయి..

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్గొండలోని నివాసంలో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ కింద, ఏఎంఆర్పీ, ఆయకట్టు కింద క్రాఫ్ హాలీడేలు ప్రకటించారని.. కొందరు అన్నదాతలు బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయని.. బావులు ఎండిపోయాయన్నారు. పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. తెలంగాణ కాంగ్రెస్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 టీఎంసీలు నీటిని తరలించి.. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటకతో మాట్లాడాలని.. పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మార్చి తర్వాత తెలంగాణలో మంచినీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ꠰రాజకీయ పార్టీలు ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నడుం బిగించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా ఎవరిని నిలబెట్టినా సహకారం అందిస్తానన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని.. సమన్వయంతోనే పని చేస్తేనే ఫలితాలు వస్తాయన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని.. ఎవరు గెలిచే అవకాశం ఉంటే వారికే టికెట్లు ఇస్తారన్నారు.

**CHANGE OF NAME**

I, **TEEGALA BHIMANNA S/O TEEGALA BHUMANNA (Old name)** born on 06-03-1969 at Nirmal, Earlier was holding Passport No. X2512350 DT: 21-02-2024 hereby changing my name and henceforth in future I would be known as **TEEGALA BHEEMANNA S/O TEEGALA BHUMANNA** (New Name), R/o HNo. 8-1-89/4 Shanthi nagar, Nirmal 504106 Telangana.

DECLARANT
**TEEGALA BHEEMANNA**
S/o TEEGALA BHUMANNA
Place: Nirmal
Date: 27-02-2024

తెలంగాణ ప్రభుత్వం
**పోలీసు శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు (రీకాల్) Date: 26-02-2024

1. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TSCSB), డైరెక్టర్ కార్యాలయం, ICCC బంజారాహిల్స్, హైదరాబాద్‌లోని B-టవర్ 2వ, 3వ, 4వ మరియు 11వ అంతస్తులతో పాటు రిసెప్షన్ కౌంటర్ వద్ద ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సేవలు/హౌస్ కీపింగ్ అందించడం కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ కింద ఆన్‌లైన్ టెండర్లు (రీకాల్) ఆహ్వానించబడ్డాయి. 2. బిడ్డర్లు టెండర్ షెడ్యూల్‌లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://tender.telangana.gov.in నుండి **27.02.2024**, 11.00 గంటల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ **29.02.2024** ఉదయం 11.00 గంటల వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే **http://tender/telangana.gov.in**లో చూడవచ్చు.

డైరెక్టర్ కోసం
DIPR R.O. No. : 2824-DP/CL/ADVT/1/2023-24, Date: 27-02-2024 తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో,హైదరాబాద్

## అకాల వర్షానికి రబీ పంటలకు నష్టం



**నేరడిగొండ ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి) :** మండలంలో కురిసిన వడగాల్పుల వర్షానికి ఆరుగాలం పండించిన రైతుల పంటలు , అంది వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల పరంగా వడగల్పుల వర్షానికి గోధుమ, జొన్న,పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని మండలంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు, ఖరీఫ్ సమయంలో పడ్డ అతి భారీ వర్షాలకు అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులు, రబీ పంట లోనైనా, కలిసి వస్తుందనుకుంటే చేతికొచ్చిన పంట వడ గలుపుల మూలంగా నేలకొరిగి తీవ్రంగా దెబ్బతిన్నయని , నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విన్నవించుకుంటున్నారు.

## ఆధ్యాత్మిక శోభాయాత్రలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఆలయంలో నవగ్రహ, ధ్వజ, శిఖ ర, మందిర ప్రతిష్టాపన మొదటి రోజైన మంగళవారం ప్రణవ పతాక అవిష్కరణలో భాగంగా, పుర వీధుల గుండా ఆలయ శిఖర కలశా ఊరేగింపు జరిగింది, ఈ ఊరేగింపులో భక్తులతో పాటు స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు, ఆయనతో పాటు ఆలయ దాతలు సుధాకర్ రెడ్డి దంప తులు, వి డి సి చైర్మన్ రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త అశ్విన్ రెడ్డి, స్థానిక ఎంపీపీ రాథోడ్ సజన్, మహేందర్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలోహాజరై కార్యక్రమాలను కొనసాగిస్తు న్నారని పేర్కొన్నారు.

## ముగిసిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు

**నిర్మల్ ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి )**

టైలరింగ్ మరియు డ్రాయింగ్ వంటి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు అయిన టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్ మరియు హయ్యర్ పరీక్షలు, డ్రాయింగ్ లోయర్ మరియు హయ్యర్ పరీక్షలు ఈనెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని, పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. డ్రాయింగ్ లోయర్ మరియు హయ్యర్ పరీక్షలు 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు, టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు ఈ నెల 25వ తేదీన(ఒక రోజు), మరియు టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు ఈనెల 26 నుండి 27 వరకు రెండు రోజుల పాటు నిర్దేశిం చబడిన కేంద్రాలలో , ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగినట్లు పరీక్షల సహాయ కమీషనర్ శ్రీమతి పద్మ తెలిపారు.

## నిర్మల్ జిల్లా ఎంవిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ యువ జన సంఘం నాయకులు



**నిర్మల్ ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా డి టి ఓ దుర్గాప్రసాద్ ని ఎంవిఐ మహేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు ధామ భుమేష్, టౌన్ ప్రెసిడెంట్ కత్తినవీన్, ప్రధానకార్యదర్శిలింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ...

# ఉపాధి కోల్పోతున్న బీడీ కార్మికులు

**ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న**

**నిర్మల్ ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి)**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాల వలన బీడీ కార్మికులకు ఉపాధి కరువైందని పని కోల్పోతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైనే ఉందని అన్నారు, నిర్మల్ జిల్లా కేంద్రం లో మంగళవారం రోజున తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న,మాట్లాడుతూ రాత్రనకా పగలనకా రెక్కలు ముక్క లు చేసుకొని బీడీలు చూడు తూ ఉపాధి పొందుతున్న కార్మికులకు ఉపాధి దొరకని పరిస్థితి నేడు దాపరిం చిందని అన్నారు,వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న బీడీ పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ అను సరిస్తున్న విధానాలతో రోజు రోజు క్షీణించి పోతున్నది కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు విధిం చి బీడీ కట్టపై పుర్రె ఎముకలు గుర్తులు,కోటప్ప చట్టం 28 %శాతం జిఎస్టి విధించడంతో బీడీ పరిశ్రమ పూర్తిగా పని దినాలు తగ్గిపోయి నెలకు పది రోజులు సగం రోజుకి పని దొరు కుతుందని 20 రోజులు పని లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,ఆర్థికంగా నష్టపోతున్నారని, కుటుంబాలు,ప్రశ్నార్థకంగా మిగిలిపో తున్నాయనిఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం స్పందించి బీడీ కార్మికులను ఆదుకొనుటకు నెలకు 6000 రూపాయలు జీవన భృతి జీవన భృతి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల,లక్షలాది బీడీ కార్మికుల బ్రతుకులు.... పొగ చూరుతున్న..వని ఆయన అన్నారు, అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చింది కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మె హక్కును కాలరాస్తూ పీఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది శ్రమ దోపిడీకి గురి చేస్తున్నది కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదని కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈఎస్ఐ ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీచాలని అతి తక్కువ వేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్నారని, రాష్ట్రంలో బీడీ కార్మికులు 2011లో 32 రోజుల సమ్మె ఫలితంగా జీవో ఎంఎస్ నెంబర్ 41ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది పది లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని గొప్పగా ప్రకటించారు జీవో విడుదల చేసిన తరువాత కనీస వేతనాలను జీవో ఎంఎస్ 41 పెండింగ్లో పెడుతూ బీడీ యాజమాన్యాలకు అనుకూలంగా అభయన్స్ జీవో నంబర్ 81ని తేదీ 17 -9 -2012న రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసింది ఈ చర్య బీడీ కార్మికులకు వ్యతిరేకమైనది అభయన్స్ జీవోను విడుదల చేసి లక్షలాది మంది బీడీ కార్మికుల నోట్లో రాష్ట్ర ప్రభుత్వం మట్టి కొట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పోరాడి సాధించుకున్న హక్కును రాష్ట్ర ప్రభుత్వం కాలరాయ టమే నని వెంటనే అభయన్స్ జీవోను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్, జిల్లా నాయకులు గంగామణి,లక్ష్మి సరస్వతి హేమంత్ రతన్ పాలివాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వాహనాలను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్

**మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి బ్యూరో):-**



రామగుండం పోలీస్ కమీషనరెట్ పరిధిలోని పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, కమీషనరెట్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీ లించారు. వాహనల పనితీరు, నిర్వహణపై రామ గుండం ఎంటిఓ కన్నం మధు, బెల్లంపల్లి ఎం టిఓ శ్రీనివాస్ లు నివేదిక సీపీ కి అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రామ గుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచి ర్యాల జోన్ ల పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలి పారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరం తరం పర్యవేక్షిస్తూ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని, మోటార్ వాహనాల అధికారులకు కు తెలియజేశారు, వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్ లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించి నారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్ లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, ఎంటిఓ లు, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

**నిర్మల్ ఫిబ్రవరి 27 ( ప్రజాజ్యోతి)**

మంగళవారం రోజున సారంగాపూర్ మండలం లోని వంజర్ గ్రామం లో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు సూచనలమేరకు సారంగాపూర్ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండలం కన్వీనర్ బొల్లోజు నర్సయ్య, వంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డి కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయ లు కొట్టి నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి ధనసారి అనసూయ (సీతక్క ) నిధుల నుండి( ఏడు లక్షల డెబ్బై వేల ) రూపాయలు మంజూరు చేసినది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన సీసీ రోడ్డు లు, డ్రైనేజీ లు నిర్మించుకోవాలని సారంగాపూర్ మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు,ఈ కార్యక్రమం లో వంజర్ గ్రామ ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లస్మయ్య, ఓలత్రి రాజారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణు, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నవీన్ గౌడ్, ఎట్టెం మహేష్ యాదవ్,లచ్చ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆర్కేపి ఓసి ఉద్యోగుల ఆర్థిక సహాయం



**మందమర్రి , ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ ఆర్కే 4 గడ్డ నివాసి గుజ్జ సుధాకర్ ఆరు సంవత్సరాల నుండి ఆరోగ్యం బాగాలేక మెదడులో రక్తం గడ్డ కట్టడంతో పక్షవాతానికి గురికాగా మంగళవారం ఆర్కేపి ఓసి ఉద్యోగులు ఆయన కుటుంబానికి రూ. 18 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సుధాకర్ నివసించే ఇల్లు కూలిపోవడంతో గుజ్జ మధునక్క ఆర్థిక సహాయం కొరకు ఆర్కేపి ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను సంప్రదించగా ఆర్కేపి ఓసి అధికారులు, ఉద్యోగులు వారికి 18 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపి ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. గోవిందరావు, మేనేజర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.మహీందర్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రెటరీ ఏ.ఆంజనేయులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**నిర్మల్ ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి )**



జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏ. రవీందర్ రెడ్డి నిర్మల్ లోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఈరోజు పరీక్షల సహాయ కమిషనర్ శ్రీమతి పద్మా మేడం తో కలిసి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని వసతులు కల్పించాలని సూచించడం జరిగింది. తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్ వంటి సౌకర్యాలు మెరుగ్గా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీసు లేకుండా పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో ఉన్నటువంటి ఫర్నిచర్, వాష్ రూమ్ వంటి వసతులను ఒకసారి సరిచూసుకోవాలన్నారు.

అక్కడ చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు అన్నీ విషయాలను ఇష్టంతో, కష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను చక్కగా అవగాహన చేసుకొని, ఎక్కువగా అభ్యాసం చేసి, వెనుకబడిన విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారికీ సూచించారు. అభ్యాస దీపికలు, మాదిరి ప్రశ్న పత్రాలు ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఉపా ధ్యాయులు పెట్టే స్లిప్ పరీక్షలు తప్పకుండా రాయాలన్నారు. పాత ప్రశ్న పత్రాలను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, మానసికంగా దృఢంగా ఉండి , పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి అనే విషయాలను విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేర చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**నేరస్థులకు శిక్ష పడే విధంగా చేసి కన్వెన్షన్ రేట్ పెంచాలి**

**నేర నిరూపనకు సాక్షాదారాలను పకడ్బందీగా సేకరించి**

**నేరస్థులకు శిక్ష పడేలా చేయాలి,**

**ప్రతి కేసుపై పై అదికారుల పర్యవేక్షణ ఉండాలి**

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి బ్యూరో):**





సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి అని అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీ లు, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అధికారులతో కమీషనరెట్ లో యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ, యుఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పిఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని, తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పై, ఫోరెన్సిక్ సైన్స్ పై, శాస్త్రీయ ఆధారాలపై, కేసుపై సమగ్రమైన పూర్తి పట్టు సాధించి తద్వారా నేర పరిశోధనలు చేయాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్ లో అలసత్వం ప్రదర్శించకూడదని, పరదర్శకంగా విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా చేయాలని, సమయానుకూలంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రొయాక్టీవ్ పోలీసింగ్ తో విధులు నిర్వహించాలన్నారు.

ఎన్నికల సమయం లో నమోదైన కేసులు పూర్తి చేయాలన్నారు. ఇతర జిల్లాల, రాష్ట్రాల సంబందించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని ఎన్ బి డబ్ల్యు ఎస్ లను ఎగ్జిక్యూట్ చేయాలని తెలిపారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. పిడిఎస్ రైస్, ఐడి లిక్కర్, గంజాయి, ఇతర ఆర్గనైసేడ్ క్రైమ్ లపై, చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ల వారిగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, అమ్మేవారు, తాగే వారి జాబితా, గుడుంబా తయారు చేసేవారు, అమ్మే వారి, గుడుంబా తయారికి వాడె బెల్లం అమ్మేవారి, రవాణా చేసే వారి జాబితా సిద్దం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికపుడు ఎస్ హెచ్ ఓ లో ఏం జరుగుతుంది అనే సమాచారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే దాని పరిష్కారా మార్గం తెలిసి ఉండాలని, సరైన సూచనలు ఇస్తూ వారికి చేయు విధులపై సరైన అవగాహన చేస్తూ, ఎం చేయాలో క్లుప్తంగా తెలిసేలా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరు తాము చేసే విధులపై పూర్తి అవగాహన కలిగి యుండాలని అధికారులకు సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేంటనే ఘటన స్థలంకి వెంటనే వెళ్ళాలి పరిస్థితి లు అదుపులో ఉండేలాగా చూడాలని తెలిపారు. సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా, వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా, పొలిటికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, అసత్య ప్రచారాలు, వ్యక్తిగత మైన, మతపరమైన విద్వేషాలు కలిగించి, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా సోషల్ మీడియా లో పోస్ట్ లు పెడితే చట్టపరమైన కఠిన పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర విచారణ అధికారి కేసులలో శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ప్రతి దరఖాస్తులో పారదర్శకంగా ఎంక్వైరీ చేసి అట్టి రిపోర్టును సిసిటిఎన్ఎస్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి వారం పోలీస్ స్టేషన్ లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలని, కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు నిందితులకు శిక్ష పడేలా నేర సంఘటన లో జరిగిన నిజం చెప్పే లాగా సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జి లు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో సమాచార వ్యవస్థ ను పటిష్టం చేసుకోవాలని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతలపై ప్రత్యేక నిఘా, ప్రభావిత గ్రామలని సందర్శించడం, సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయం చేస్తూ నిఘా ఉంచాలని తెలిపారు. ఫెర్రీ పాయింట్స్ పై నిఘా ఉంచాలని, కూబింగ్ ఆపరేషన్స నిర్వహణ, ఆకస్మిక తనిఖీ లు, నాఖ బందీలు, ఏరియా డామినేషన్, ఆర్ఓపి లు నిర్వహించాలని, మావోయిస్టు సానుభూతిపరులు మిలిటెంట్లకి కౌన్సిలింగ్ నిర్వహణ, వారి కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ఎస్ఎస్సి, పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఐపిఎస్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్ వి రాఘవేంద్రరావు, సిసిఎస్ ఏసిపి భోజ రాజు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సాంప్రదాయ కుల వృత్తులను లాభదాయకంగా మార్చి,ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు కావాలి



**: జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 27



చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారంద రూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకా న్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా అదన పు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోని అక్ష య గ్రాండ్ హోటల్ నందు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథ కం అవగా హన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజ రైనారు. ఈ సంద ర్భంగా అద నపు కలెక్టర్ మాట్లా డుతూ , సంప్రదాయకు ల వృత్తులను లాభ దాయ కంగా మార్చడం, కుల వృత్తి, చేతి వృత్తి దారుల సంక్షే మం, ఆర్థికా భివృద్ధికి తోడ్పా టు అందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 18 కేటగిరీలలో పని చేస్తున్న చేతివృత్తులపై ఆధా రపడి జీవించే వారికి ఈ పథకంలో ఆర్థిక సా యం అందిస్తారన్నారు. నిరుద్యో గులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 5 రోజుల పాటు నైపు ణ్యంలో అడ్వాన్సు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తా రని, విజయ వంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడు తుందన్నారు. లబ్ధిదారులకు 5 శాతం వడ్డీతోరూ. 3 లక్షల వరకు రుణ సహా యం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదా రు లు తమ వివరాలను ఆన్ లైన్ ద్వారా నమో దు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జత చేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం. ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ. ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామ గ్రామా న విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి , ఎం.ఎస్.ఎం.ఈ సహాయ సంచా లకులు బి. శ్రీధర్ , మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ , డి.ఆర్.డి.ఓ. పి.డి నరసింగ రావు, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, ఎల్డీఎం అయ్యపు రెడ్డి, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కో-ఆర్డినటర్ శేఖర్, సంబంధిత 18 రకాల చేతి వృత్తిదారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**గద్వాల / మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 27 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఈనెల 28 నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు, ఇప్పటికే అందరి విద్యార్థులకు హాల్ టికెట్ అందజేసినట్లు చీఫ్ సూపర్డెంట్ నరసిం హులు, డిపార్టెంటల్ అధికారి సత్యనా రాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ఈనెల 28 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యా ర్థులకు మరియు 29 నుండి ద్వితీ య సంవత్సరం విద్యార్థు లకు పరీక్షలు ప్రారంభం కానున్నట్లు వీటికి సంబం ధించిన అన్ని ఏర్పాట్లు అనగా విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ, పరీక్ష రాయడానికి తరగతి గదులు, అత్యవసర చికిత్స నిమిత్తం వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు మరియు పరీక్షా కేంద్రం చుట్టు పక్కల శాంతి భద్రతల పరి రక్షణకై 144 సెక్షన్ విధించినట్లు తెలి పారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులకు ప్రవే శం లేదని కావున విద్యార్థులు దీన్ని గమనించి సకాలం లో పరీక్ష కేంద్రానికి చేరుకోవా లని సూచించారు. మల్దకల్ పరీక్షా కేంద్రంలో మొద టి సంవత్సరం విద్యా ర్థులు 132 మంది రాయను న్నట్లు, ద్వితీయ సంవ త్సరం 67 మంది విద్యార్థులు రాయనున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే ఇన్విజిలేట ర్లకు శిక్షణ కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. కావున విద్యార్థులు ఎలాంటి ఆటంకం కలగకుండా పరీక్షల కేంద్రానికి సకాలంలో చేరుకొని రాయాలని కోరారు.

# బీఎస్పీ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా వీరపోగు నరేంద్రబాబు

**-చిత్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో ఉపాధ్యక్షుడు**

మానవపాడు, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27.జోగులాంబ గద్వాల జిల్లా,



అలంపూర్ నియోజకవర్గం. బహుజన సమాజ్ పార్టీ ఉండవెల్లి మండలం ఉపాధ్యక్షుడిగా వీరపోగు నరేంద్రబాబును ఎంపిక చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు ప్రభుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఉండవల్లి మండలం ఉపాధ్యక్షులుగా వి నరేంద్రబాబు పత్రం అందుకున్నారు. అలంపూర్ నియోజకవర్గం మారము నగాల గ్రామానికి చెందిన నరేంద్ర మంగళవారం మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను మండల అధ్యక్షులు సలహా మేరకు, సక్రమంగా నిర్వర్తించి. పార్టీ కోసం ఇంకా పనిచేసి బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, మరియు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి బహుజన సమాజ్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని, ఏనుగు గుర్తుకు ఓటేసి పార్టీని గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

# మఖ్తల్‌లో అత్యంత వైభవంగా శ్రీ మహా శివపూజ

**శివ నామస్మరణతో మారుమోగిన మఖ్తల్ పట్టణం**

**మహా పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

మఖ్తల్ నియోజకవర్గప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :



నారాయణపేటజిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం శివస్వాముల వెంకటేశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 24వ శ్రీ మహా శివ పూజ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహాశివపూజ సందర్భంగా అర్చకులు శివస్వామి నేతృత్వంలో తెలవారుజామున గంగాపూజ ఏడు గంటలకు కలశ స్థాపన నిర్వహించారు. స్థానిక శ్రీ పడమటి ఆంజనే యస్వామి దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు కలశ ఊరేగింపు శోభాయమానంగా సాగింది.



దారిపొడ వునా శివ స్వాముల శోభయాత్రకు భక్తులు రోడ్డు వెంబడి నిండు బిందెలతో నీళ్లు పారబోసి ప్రత్యేక పూజలు చేయించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ద్వాదశ జ్యోతిర్లింగాల పూజ,అభిషేకం, బిల్వార్చన ,మెట్ల పూజ నిర్వహించారు. మహా పూజ సందర్భంగా శివస్వాములు పాడిన భక్తి గీతాలు శివ నామ స్మరణతో మఖ్తల్ పట్టణం మార్మోగిపోయింది. పట్టణానికి చెందిన దామోదర జ్యువెలరీ షాప్ తాళం పల్లి రమేష్ మహా పూజ సందర్భంగా స్వామివారికి నైవేద్యం తీసుకొచ్చి సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఉడిపి మఠం తెలంగాణ ఆంధ్ర ప్రాంత ధర్మ ప్రచారక్ విధ్వాన్ రాఘవేంద్ర ఆచార్య మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ పరమశివుని అనుగ్రహం కోసం మండలం రోజుల పాటు శివ దీక్ష చేపట్టి స్వామి వారికి సమర్పించడం భక్తుల పూర్వ జన్మ సుకృతం అని అన్నారు.ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చు కోవాలని సూచించారు. భక్తి మార్గంతో పరమ శివుని అనుగ్రహం పొందాలని సూచించారు. దుర్బుద్ధి సద్గుణం గురించి వివరిస్తూ పరమశివుడిని 100 రోజులపాటు ఓ భక్తుడు తపస్సు చేసి ప్రసన్నమయ్యాక తన ఇంటి పక్కనే ఉన్న అభివృద్ధి చెందుతున్న వ్యక్తిని హతమార్చాలని కోరడం దుర్బుద్ధి గల నీలోనే నీచుడు నికృష్టుడు ఉన్నాడంటూ శివుడు హతమార్చేందుకు ప్రయత్నం చేస్తుండే నీతికతను వివరించారు. ప్రతి మనిషి సద్బుద్ధితో ఇతరుల యొక్క అభివృద్ధిని ఆకాం క్షించాలని సూచించారు. మనసు నిర్మలమైనప్పుడు నీలోనే శివుడు ఉంటాడని నీవు కోరుకున్న మంచి పనులన్నీ విజయ వంతంగా పూర్తి అయితావని అన్నారు. ప్రతిఒక్కరూ శివన్నుగ్రహం పొందాలని సూచించారు. హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య రామ జన్మ భూమిలో భవ్యమైన రామ మందిర నిర్మాణం పూర్తి కావడంతో పాటు బాలరాముడు విగ్రహా ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే శివదీక్ష స్వాముల స్వప్నం కాశీ విశ్వనాథుడి మందిర నిర్మాణం కూడా పూర్తి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు .అందుకోసం శివ స్వాములంతా ఆ పరమశివుడిని కాశీ విశ్వనాథ మందిరం త్వరలో ప్రారంభించుకోవాలని ప్రార్థించా లని సూచించారు. గోమాత పూజ చేయడంతో పాటు గోసంరక్షణ బాధ్యతగా ప్రతిఒక్కరూ తీసుకోవాలన్నారు. దైవచింతన ప్రతినిత్యం ఆలయా ల సందర్శన భగవాన్ నామ స్మరణ గురు పారాయణం చేయాలని సూచించారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని విద్వాన్ రాఘవేంద్ర ఆచా ర్య అన్నారు. ఇట్టి శ్రీ మహా శివ పూజ కార్యక్రమంలో పాల్గొన్న వందలాదిమంది భక్తు లు స్వామివారిని దర్శనం చేసుకుని అన్న తీర్థప్ర సాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వా ములు వెంకట్ రెడ్డి,ఆంజనేయులు, నరసింహారెడ్డి, రాందాస్ రమేష్,రామ్ రెడ్డి, జంగం శివయ్య, బస్వరాజ్ తోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శివ స్వాములు పాల్గొన్నారు.

# 0-5 సంవత్సరాల పిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి

**మానవపాడు డాక్టర్ రిజ్వానా తన్వీర్ సూచనలు**

మానవపాడు, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 27.



మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రిజ్వాన తన్వీర్ అధ్యక్షతన పల్స్ పోలియో ప్రోగ్రాం మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్ హెచ్పి, ఏఎన్ఎం, ఆశలు పాల్గొనడం జరిగింది. మరియు ఈ సందర్భం గా మంగళవారం డాక్టరు రిజ్వానా తన్వీర్ పల్స్ పోలి యో గురించి మాట్లాడుతూ..3-3-2024 ఆదివారం రోజు పల్స్ పోలియో ప్రోగ్రాం ఉంటుంది అని తెలు పుతూ.. ఈ ప్రోగ్రాంలో 0-5 సంవత్సరముల పిల్లలం దరికీ పోలియో చుక్కలు వేయించాలని. ఆరోజు వేయ ని ఆరోజు వేయని పిల్లలకు 04-03-2024 మరి యు 05-03-2024 రోజు ఇంటింటికి తిరిగి పోలి యో చుక్కలు వేయబడునని తెలిపారు. ఈ ప్రోగ్రాం కొరకు 4779 చిల్డ్రన్స్ ను గుర్తించడం జరిగినదని తెలిపారు. మరియు 138 మంది సిబ్బంది ద్వారా ఈ ప్రోగ్రా మును జరుపబడును అని తెలిపారు. మరియు ఈ సంద ర్భంగా అలంపూర్ చౌరస్తాలో ట్రాన్ శిస్టు ద్వారా వేరే గ్రామా లకు వెళ్లే పిల్లలకు పోలియో చుక్కలు వేయబ డును అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారు సత్యనారాయణ ఎం పి హెచ్ సి ఓ, హాలెన్ పి హెచ్ ఎన్, పర్యవేక్షకులు చంద్రన్న, సంధ్యా రాణి, ఫార్మ సిస్టు తిరుమల రావు, ఏఎన్ ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**: సిఐ చంద్ర శేఖర్**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):



జాతీయ లోక్ అదాలత్ మార్చ్ 09వ తేదీ వరకు ఉన్నందున మఖ్తల్ సర్కిల్ పరిధిలోని బాధితులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు,భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, మరియు వివిధ కేసులను రాజీమార్గంలో పరి ష్కరించుకోవాలని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాల నుకుం టే జీవితకాలం కొనసాగుతాయని,రాజీమార్గమే రాజమార్గమని సిఐ పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివి ధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సిఐ సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య అన్న దమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని రాజీమార్గం ద్వారా సఖ్య తగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకో వాలని సిఐ కోరారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్ ఇద్దరిపై కేసు నమోదు

మల్దకల్ : (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 27 :



ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్ట ర్ ను పట్టుకొని డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ సురే ష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్ద కల్ గ్రామానికి చెందిన బాలు అనే ట్రాక్టర్ యజమాని తన డ్రైవర్ శంకర్ ద్వారా అక్రమంగా తీసుకుని తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ సురేష్ ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేసి డ్రైవరు దాని యజమాని పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# గృహ జ్యోతి మహాలక్ష్మి పథకం అమలుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**- మఖ్తల్ లో బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం సెక్రటేరియట్ లో అమలు చేయడంతో నారాయణపేటజిల్లా మఖ్తల్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 167 వ జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున మిఠాయిలు పంచుకొని బాలసంచాపేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల వరకు వైద్య సదుపాయం అమలు చేయడం జరిగిందన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, గృహ జ్యోతి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనిని ముందే చెబుతుందని చెప్పిన ప్రతి మాటను అమలు చేసి తీరుతుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు .రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి మరిన్ని పథకాలు అమలు చేయనుందని అన్నారు. గృహజ్యోతి గృహలక్ష్మి పథకాల అమలు చేసినందుకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్, బి.గణేష్ కుమార్, శంషోద్దీన్ ,కావాలి తాయప్ప, కట్ట వెంకటేష్,కావలి ఆంజనేయులు, బోయ వెంకటేష్ ,గోవర్ధన్, గోలపల్లి నారాయణ, మందుల నరేందర్ ,అబ్దుల్ రహమాన్, ఎండి.ఫయాజ్ ,అసమొద్దీన్ ,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కట్టిన చర్యలు: ఎస్ఐ శ్రీ దేవి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)

: నారాయణపేటజిల్లా మఖ్తల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీ బీవీ) పాఠశాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్,అమ్మాయిలను వేధింపులు,చదువుపై శ్రద్ధ,గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీ దేవి మాట్లాడుతూ స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,షి టీం పోలీసులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో విషాదం..

### సమ్మక్క తల్లి పూజారి మృతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క- సారలమ్మ మేడారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన దశరథం (37) అనారోగ్య కారణాలతో మంగళవారం తుదిశ్వాస విడిచారు.కొద్ది రోజుల క్రితం దశరథం అన్న సిద్ధబోయిన లక్ష్మణరావు సైతం అనారోగ్య కారణాలతో మరణించారు. స్వల్ప వ్యవధిలోనే అన్నదమ్ముల మరణంతో మేడారం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.కాగా- సమ్మక్క పూజారి సిద్దబోయిన దశరథం మృతి పట్ల రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎంపీడీవోను కలిసిన ఎంపిటిసిలు



**శాయంపేట ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** శాయంపేట ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఫణిచంద్రను మంగళవారం ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి చేనేత వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాష్, మేకల శ్రీనివాస్, అజ్మీర ఉమా రఘుసింగ్, ఎంపీఓ రంజిత్ కుమార్ పాల్గొన్నారు. శాయంపేట సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన పి. రంజిత్ రావును శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**శాయంపేట ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** మండలంలోని పెద్దకోడేపాక పాఠశాలలో మంగళవారం స్వయం పాలనా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా ఆలూరి సాయి గణేశ్, డిప్యూటీ డిఈఓ గా జక్కుల అభినయ్ , మండల ఎంఈఓ గా బైరి రామ్ చరణ్ ప్రధానోపాధ్యాయురాలుగా మంద రోహిణి లు వ్యవహరించగా వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులకు క్లాసులు బోధించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసర్ల చంద్రమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి అని ఎంతో విలువైన గౌరవమైన వృత్తిలో కొనసాగు తున్నందుకు గర్వపడాలని కొనియాడారు.జడ్జిలుగా కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శ్రీధర్, రఘు, రజిత లు వ్యవహరించగా తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్ అందించిన మెమొంటోలను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి మండల కార్యదర్శి ఎన్నిక



**శాయంపేట ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం శాయంపేట మండల తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షునిగా హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన అసాల బాపూరావుని మండల ప్రధాన కార్యదర్శిగా గోవిందాపురం గ్రామానికి చెందిన ఐరబోయిన తిరుపతి ముదిరాజ్ ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు చౌల్ల రామారావు, సురావు బాపూరావు, హింగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** నేడు పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. ఈ సందర్భంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను. మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది. పరీక్ష హల్‌కు సకాలంలో చేరుకోండి. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి. మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని ఎమ్మెల్యే పల్లా తెలిపారు.

## నిమిషం ఆలస్యమైనా

# అనుమతి లేదు

- విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రంలో హాజరు కావాలి
- ఉదయం 9 గంటల నుండి పరీక్షలు ప్రారంభం
- చీఫ్ సూపరిండెంట్ గాదేగోని సుమన్






**గూడూరు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటల కు ఒక నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రం లోనికి అనుమతి లేదని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిండెంట్ గాదెగొని సుమన్ అన్నారు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానుండడంతో ఈ సందర్భంగా కళాశాల పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిండెంట్ సుమన్ విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని గూడూరు మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రం ప్రభుత్వ కళాశాలకు దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల కళాశాల, మండలంలోని జ్యోతి పూలే కళాశాలల నుండి ప్రథమ సంవత్సరానికి చెందిన 228 మంది విద్యార్థులు ద్వితీయ చదువుతున్న187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని విద్యార్థులు పరీక్ష కేంద్రం లోనికి ఉదయం 8:30 వరకు తప్పక హాజరుకావాలని ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు పరీక్షలు నిర్వహించబడునని పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని చుట్టుపక్కల జిరాక్స్ సెంటర్లు బుక్ స్టాల్ లు మూసివేయాలని మాస్ కా పింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని విద్యార్థులు పరీక్షలకు కావాల్సిన హాల్ టికెట్ పెన్ను ప్యాడ్ తప్పక తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

## టీయూడబ్ల్యూజే 2024 డైరీ ఆవిష్కరణ



**భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 27,ప్రజాజ్యోతి:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాం ఆధ్వర్యంలో నూతన టియుడబ్ల్యూజే ( ఐజేయు) డైరీని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ కారే మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా భూపాలపల్లి జిల్లా డిపిఆర్ఓ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ కు ఐజేయు సంఘము ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ సమ్మయ్య గౌడ్,శనిగరం లక్ష్మన్,ఎ లక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాంబయ్య,చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, రజినీ కాంత్, సంతోష్,చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, మల్లయ్య,రమేష్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణ అనంతరం జి ల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా నుజిల్లాలో వివిధ పత్రికల్లో ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, కేటాయించాలని ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పది గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఐజేయూ నాయకులు కోరగా కలెక్టర్ స్పందించారన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

- గూడూరు మండల ప్రజలకు విజ్ఞప్తి
- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన మల్లేష్



**గూడూరు ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలో నేడు జరుగుతున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన మల్లేశం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల చిరకాల కోరిక అయిన అయోధ్యలో రామాలయ నిర్మాణం పూర్తి చేసి హిందువుల కల సాకారం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మూడోసారి మద్దతు ఇవ్వాలని మండల ప్రజలను కోరారు పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేసిందని కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిరుపారని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గారంటీలని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశాకనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడగాలని డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వంలో ట్రిపుల్ తలాఖ రద్దు ఆర్టికల్ 370 రద్దు హిందువుల ఆరాధ్య దైవమైన రామాలయం నిర్మాణం అయోధ్యలో దేశాన్ని ప్రపంచంలోనే ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా చేయడం ఇవన్నీ మోడీ ప్రభుత్వానికే సాధ్యమని కాబట్టి మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు.

## ప్రతి విద్యార్థి ఇష్టంగా చదివాలి

- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ
- బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు నిరంతరం కష్టపడాలి
- మొదటి స్థానంలో నిలిచే విధంగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి
- జనగామ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటాలి
- జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున




**జనగామ,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉజ్వలమైన భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసుకోవాలని జనగామ మునిసిపల్ చైర్పర్సన్ పోకలజమున అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మనసున్న మహారాజు విద్యా సంస్థల అధినేత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున బి ఆర్ ఎస్ నాయకులు పళ్ళ రాజేశ్వరరెడ్డి గారి ఆదేశానుసారం పలు పాఠశాలలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి తల్లి తండ్రి తమ తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ప్రతిక్షణం వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులను టీవీలకు ఫోన్లకు సినిమాలకు విందులకు వినోదాలకు దూరంగా ఉంచాలని సూచించారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జనగామ ఏబీవీ హై స్కూల్, జనగామ ప్రిస్టన్ ఇనిస్ట్యూట్ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ (బి )జనగామ, ప్రభుత్వ పాఠశాల జనగామ, జెడ్ పి ఎస్ ఎస్ (జి) జనగామ, పాఠశాలలలోని 179 మంది విద్యార్థులకు పెన్నులు, జామెంట్రీ బాక్స్ లు, పెన్సిల్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, హాల్ టికెట్ కవర్స్, పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమలతా రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాజేందర్ బిఆర్ఎస్ నాయకులు ,దిశా కమిటీ మెంబర్ రావెల రవి, అనిత,నీల రమ్మనోహర్, నాగరాజ్ తిప్పారపు విజయ్, చిరంజీవి ,శివ ,మీడియా ఇంచార్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

**జనగామ కు పల్లా ఎమ్మెల్యే కావడం ఒక వరం**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఆలోచించే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ కు రావడం ఒక వరమని బీఆర్ఎస్ నాయకుడు నీల రామ్ మనోహర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేకుండా ఎమ్మెల్యేగా గెలిచి వాగ్దానాలు చేసిన ప్రతి పనిని తూచా తప్పకుండా పూర్తిచేసే దమ్మున్న నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని , జనగామ నియోజకవర్గం పేరు చెప్తే చాలు హైదరాబాద్ నీలిమ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప మనసున్న మహారాజని అన్నారు. వైద్యమే కాకుండా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పరీక్షా సామాగ్రిని అందించి , నిరు పేద విద్యార్థుల రేపటి భవిష్యత్తు కోసం తమ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను , విద్యల్లో ప్రతిభ కనబరిచిన వారికి తమ విద్య సంస్థల్లో రాయితీ అందించేందుకు సిద్ధంగా ఉన్నాడని జనగామ చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి ఎమ్మెల్యేను ఏనాడు చూడలేదని ఇక చూడబోమని అన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**దేవరుప్పుల ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతుల యేశమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతుల సురేష్, మాజీ సర్పంచ్ బోయిని లింగయ్య, ఉప్పునూతుల సురేష్, సీనియర్ నాయకులు ఉప్పునూతుల అయోధ్య, దాసగాని తుకారాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసగాని రాజు, వీరాస్వామి, బోయిని రాజు, పల్లపు రవి, చింత శ్రీకాంత్, రాసాల కర్రయ్య, రాసాల మల్లయ్య, ఫత్తేపురపు శేఖర్, చింత నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు



**గార్ల, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** గార్ల మండల పరిధిలోని పుల్లూరు గ్రామ పంచాయతీలోని సూర్య తండా గ్రామంలో గత మూడు వారాలుగా సుమారుగా 20 కుటుంబాలకు మంచి నీటి సరఫరా నిలిచి పోవడంతో సిపిఎం అధ్వర్యంలో ఖాళీ బిందెలతో రోడ్డు పై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.మంచి నీటి సరఫరా లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా గిరిజన తండాలో మంచినీటికి కటకట లాడుతున్న గిరిజన గ్రామం పట్టించుకోని అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన మంచి నీటిని అందించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు. చిరంజీవి , వీరస్వామి, వీర్య నాయక్ పిచ్చయ్య, హరి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):** భారత స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ వారి పక్కలో బల్లెంగా మారి వారికి ముచ్చెమటలు పట్టించిన గొప్ప పోరాటయోధుడు, భారతమాత ముద్దుబిడ్డ అమరవీరులైన శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ గారి బలిదానం దినోత్సవం సందర్భంగా స్థానిక ఆజాద్ చౌక్ కూడలిలో ధర్మజాగారణ సంయోజక్ రాణా శంకర్ గారి ఆధ్వర్యంలో స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుశ్రుత ఫౌండేషన్ చైర్మన్ &ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.మాలోత్ రవీందర్ చౌ కేదార్ ధారా హిందూ భారతి మహేష్ వర్మ. ప్రేమ్ సాగర్ రామరాజు.శ్రీకాంత్. లక్ష్మణ్. కిరణ్ కుమార్ గౌతమ్. సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ చేసిన త్యాగం నిరుపమానం. వారి ధైర్య సాహసాలు, పోరాట స్ఫూర్తి తో దేశ సమైక్యతకు పాటుపడ డమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి.

## విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

### గార్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జశ్వంత్ ఠాకూర్

**గార్ల, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్నటువంటి దొంగల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేసిన పనులు, సాధించిన అభివృద్ధి, రాష్ట్రానికి కేంద్రం విడుదల చేసిన నిధులు, పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.బిజెపి పార్టీ చేపట్టినటువంటి విజయ సంకల్ప యాత్రలో భాగంగా 28 ఉదయం 10 గంటలకు గార్ల మండల కేంద్రానికి యాత్ర చేరుకోబోతున్నది కావున ఈ యాత్ర ను అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తోడేటి నాగరాజు, జిల్లా నాయకులు అజ్మీర రాము, జంపాల శ్రీను, మండల నాయకులు బుచ్చిబాబు , దేవ. గణేష్ , నరేష్, చిరంజీవి, వీరస్వామి, వీర్య నాయక్ పిచ్చయ్య , హరి, తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

### రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతోంది

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు మంగళవారం కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలలో భాగంగా ఇప్పటికే రెండు హామీలు అమలు చేయడం జరిగిందని, ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతామని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచి అమలు చేశామని, మంగళవారం నుండి మరో రెండు హామీలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతోందని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, నియోజకవర్గ యూత్ నాయకుడు రాజేష్ నాయక్, మండల యూత్ నాయకుడు యాకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ధర్మారపు బిక్షపతి, బీసీ సెల్ అధ్యక్షుడు వలబోజు రమేష్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాయపురం ఉప్పలయ్య, ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలీం, మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, ఉపాధ్యక్షుడు బత్తుల వెంకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మసురం మనోహర్, సీనియర్ నాయకులు కీసర సునీల్ రెడ్డి, బిక్షం, నాయిని కనకయ్య, దేశగాని కుమారస్వామి, గొల్లపల్లి దేవేందర్, అందే సోమయ్య,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

తుంగతుర్తి,ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి)
నేటి నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024 కు సంబందించిన మొదటి రెండవ సంవత్సరాలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెంట్లు కె ప్రభాకర్ రెడ్డి, పి నీలారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయా సెంటర్ల చీఫ్ సూపరిండెట్లు మాట్లాడుతూ...తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ బోర్డు రెండు పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు



తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్లుగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ రెండు సెంటర్లలో జనరల్ మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 392 మంది, రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 361 మంది , మరియు ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 74 మంది, 63 మంది హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 188 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 183 మంది, అదేవిధంగా ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరం 74 మంది, రెండవ సంవత్సరం 63 మంది విద్యార్థులు ,గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 204 మంది, రెండవ సంవత్సరం 178 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వారు తెలియజేశారు. పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష సెంటర్ల యందు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి వసతి,గాలి ,వెలుతురు సౌకర్యాలు ఉండే విధంగా ఇంటర్మీడియట్ బోర్డు వారి ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహిస్తామని నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని కావున విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు జి శ్రీనివాస్ ,సిహెచ్ నరేందర్ ఆయా కళాశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం

చివ్వేంల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి): చివ్వేంల మండలం ఉండ్రుకొండ గ్రామం లోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చివ్వేంల మండల విద్యాధికారి కె.గోపాల్ రావు,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్,డైరెక్టర్ హార్దిక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని



ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి కే.గోపాల్ రావు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన వలన విద్యార్థులలో సృజనాత్మకత నైపుణ్యాలు అలవాడతాయని విద్యార్థులు చిన్నతనం నుండే ఒక లక్ష్యాన్ని ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన వలన విద్యార్థులలో మేధస్సు,నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తెలియజేశారు.పలువురు విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులు,నమూనాలు చూపరులను ఆకట్టుకోవడం జరిగింది.మొత్తం 696 ప్రాజెక్టులు నమూనాలను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత

నడిగూడెం ,ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి:
ప్రకృతి వ్యవసాయం మనందరి బాధ్యత అని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి అన్నారు. మంగళవారం వల్లాపురం, సిరిపురం, నారాయణపురం గ్రామాలలో ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి





వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రోజు రోజుకు మనం చేస్తున్న వ్యసాయం పూర్తిగా రాసాయానాలతో కూడుకున్నదని, విపరీతంగా రసాయన ఎరువులు ఉపయోగించడంతో జబ్బులు పెరుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమి లో ఒక అర ఎకరం లో ఎలాంటి రసాయన మందులను వాడకుండా మనకు అందుబాటులో ఉన్న సహజ వనరులతో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. భూసారం పెరగాలంటే పశువుల పేడ, జీవామృతం, ఘనజీవామృతం %అ %ఉపయోగించాలని, చీడ పీడల నివారణ కోసం నీమస్త్రం, వేపగింజల కషాయం, బ్రహ్మాస్త్రం, ఆవు మూత్రం పేడ, ఇంగువ ద్రావణం, తుటికాడ, వావిలాకు, పుల్లటి మజ్జిగ లాంటి ద్రావనాలు వాడి సమర్ధవంతంగా నివారించవచన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు కొరివి వీరయ్య,. జగదీశ్ రెడ్డి, రవి రెడ్డి, సీతారామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో మరో రెండు గ్యారెంటీలు అమలు పట్ల హర్షం

నడిగూడెం, ఫిబ్రవరి 27 ,ప్రజా జ్యోతి:
మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.కాంగ్రెస్ తోనే దేశానికి ప్రజలకు న్యాయం. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో



మరో రెండు గ్యారెంటీలను అమలు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రెండు గ్యారెంటీలను అమలు చేయటం పట్ల మంగళవారం మండల కేంద్రంలో మహిళలతో కలిసి సంబరాలు జరుపుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికు పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా కార్యదర్శి వేపూరి సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో అమలు చేయటంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమని అన్నారు. మిగిలిన రెండు గ్యారెంటీలను కూడా త్వరలో అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ సారధ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలిపారు.బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే కోదాడలో వంద పడకల ఆసుపత్రి కి నూతన భవన నిర్మాణం, ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు నిధుల కేటాయింపు, నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు వేపూరి తిరుపతమ్మ మల్లమ్మ మంగమ్మ మాజీ వార్డ్ నెంబర్ చిట్టెమ్మ చిలకమ్మా కుమారి భద్రమ్మ బుచ్చమ్మ తిరుపమ్మ అంతమ్మ సంధ్య మురళి లతా స్వాతి త్రివేణి భూషమ్మ దుర్గమ్మ పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు ఎంపికైన జాగృతి డిగ్రీ %డ%పీజీ కళాశాల విద్యార్థులు

### అభినందించిన చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణం లోని జాగృతి డిగ్రీ %డ%పి.జి.కళాశాల మంగళవారం టెక్స్ అకాడమీ డిగ్రీ బి.ఎస్.సి,డేటాసైన్స్ బి.కాం,కంప్యూటర్ అప్లికేషన్ బి.బి.ఎ,లాజిస్టిక్స్ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి,అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను నిర్వహించింది.
డిగ్రీ చదువుతున్న సల్మాన్ ఖాన్ నువ్వుల,నూతన ఎస్ ఎం అక్బర్ ఎంపికైనందుకు జాగృతి డిగ్రీ విద్య సంస్థల చైర్మన్,కళాశాల ప్రిన్సిపాల్ కం కరస్పాండెంట్ సూర్య నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ.ఇలాంటి ఉచిత కోర్సులు,ప్లేస్మెంట్ అందించే డ్రైవ్లు విద్యార్థుల సంకేతిక వికాసానికై ఖచ్చితంగా సహాయపడతాయన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని,టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు. కళాశాల వైస్.ప్రిన్సిపాల్ ఎ.మణిపాల్ రెడ్డి ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు.ఉచిత కోర్సులు, ఉద్యోగాలకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కోర్సులు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్,యాజమాన్యానికి అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్.నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సిహెచ్.నవీన్, మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవ



చ్చన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,పి.వెంకటేష్, ఎం.సునీల్,శ్రీషా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## "గృహ జ్యోతి "అమలుకు సన్నద్ధం

### మిర్యాలగూడ డివిజన్లో 63శాతం అనుసంధానం పూర్తి

### వేసవిలో కరెంటు కోతలు లేకుండా ముందస్తు చర్యలు

### కేబుల్ ఆపరేటర్ల నుండి ఫీజు వసూలుకు రంగం సిద్ధం

### విద్యుత్ డి ఈ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27, ( ప్రజా జ్యోతి ):
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న "గృహ జ్యోతి" పథకాన్ని మిర్యాలగూడ డివిజన్లో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డి.ఈ.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్,11 మండలాల పరిధిలో 1,33,674 మంది విద్యుత్ గృహ వినియోగదారులు మీటర్లు ఉన్నాయన్నారు. పథకం అమల్లో భాగంగా విద్యుత్ మీటర్ కు ఆహార భద్రతకార్డు,ఆధార్ నెంబర్ లింక్ చేయాల్సి ఉండగా,డివిజన్ వ్యాప్తంగా ఇప్పటివరకు 84,220 మంది గృహ వినియోగదారులు లింకు చేసుకున్నారని, వారికి 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు.ఉచితవిద్యుత్ పొందనున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.



1)మిర్యాలగూడ వన్ టౌన్ లో 25,934 మంది గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా 12,729 మంది మీటర్ నెంబర్ కు ఆధార్ లింక్ చేసుకున్నారు. 2)మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో 14,760 మంది వినియోగదారులకు గాను 9,075 మంది
3) మిర్యాలగూడ మండలం లో 15,669 గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా 11623 మంది,
4)అడవి దేవులపల్లిమండలం లో :3128 గృహ వినియోగదారులకు గాను 2621మంది,
5)దామరచర్ల మండలంలో: 11024 మంది గృహవినియోగదారులకు గాను, 7931మంది 6)మాడుగుల పల్లి మండలంలో : 7,832 మంది గృహ వినియోగదారులకు గాను,6559 మంది,
7)త్రిపురారం మండలంలో: 8,234 మంది గృహ వినియోగదారులకు గాను 6,668 మంది
8) వేములపల్లి మండలంలో 5379 మంది గృహ వినియోగదారులకు గాను 42 19 మంది
9)హాలియా (అనుముల) మండలం లో: 11737 గృహ వినియోగదారులకు గాను 6544 మంది,
10)నాగార్జునసాగర్ మండలంలో : 4491 మంది గృహ వినియోగదారులకు గాను 1,950మంది,
11)నిడుమనూరు మండలంలో : 9138 మంది గృహ వినియోగదారులకు గాను, 6716 మంది,
12) పెద్దవూర మండలంలో : 6674 మంది గృహ వినియోగదారులకు గాను 44 84 మంది,
13) తిరుమలగిరి సాగర్ మండలంలో :4556 మంది గృహ వినియోగదారులకు గాను 3083 మంది వినియోగదారులు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకున్నారని, వారు గృహజ్యోతి ఉచిత విద్యుత్ సౌకర్యం పొందనున్నారని డి ఈ.వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందేందుకుగాను రేషన్ కార్డు,ఆధార్ నెంబర్ లింక్ చేయించుకున్న వారు 63 శాతం ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఈ నెల 29 వరకు అర్హులైన వారందరూ రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ మీటర్ నెంబర్ కు లింక్ చేయించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని ఆయన కోరారు. గృహజ్యోతి పథకం లో కిరాయి ఇళ్లలో ఉన్నవారికి కూడా వర్తిస్తుందన్నారు.కానీ చాలా వరకు ఇంటి యజమానులు విద్యుత్ బిల్లులు చెల్లిస్తే, ఇల్లు తమకే చెందుతుందని కిరాయి దారులు ఎక్కడ తమపై కోర్టులకు ఎక్కుతారో నన్న భయంతో, ఇతర కారణాల వలన విద్యుత్ మీటర్ కు ఆధార్ నెంబర్ రేషన్ కార్డు నెంబర్ అనుసంధానం చేయడంలో ముందుకు రావడం లేదన్నారు.


**విద్యుత్ కు కొరత లేదు నిరంతరాయంగా అందిస్తాం :**
మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ కు కొరత లేదని, నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్ గృహ వినియోగానికి ఎక్కువ అవసరం పడుతుందని, డిమాండ్ కు అనుగుణంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని డి.ఈ. వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారుల అనుమతి తీసుకోకుండా సిబ్బంది "ఎల్ సి" తీసుకోకూడదని కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. సరైన కారణం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**కేబుల్ ఆపరేటర్ల నుండి నిర్ణీత ఫీజు వసూల్ పై దృష్టి :-**
డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై వివిధ రకాల కేబుల్ ఆపరేటర్లు పిచ్చలవిడిగా వైర్లు ఏర్పాటు చేశారని, కొన్నిచోట్ల నేరుగా ఎలాంటి మీటర్ లేకుండానే విద్యుత్ సరఫరా బాక్స్ లకు అనుసంధానం చేస్తున్నారని, వారిపై పూర్తిగా దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత ఫీజును వసూలు చేయడం, అక్రమ విద్యుత్ వినియోగంపై కేసులు నమోదు చేయడం చేపడతామని డి ఈ వెంకటేశ్వర్లు అన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### ఎస్ఐ అజయ్ కుమార్

నడిగూడెం ,ఫిబ్రవరి 27 ,ప్రజా జ్యోతి:
నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ జి. అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల తాసిల్దార్ ఆదేశాల మేరకు తేదీ 28.02.2024 నుండి 19.03.2024 వరకు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని అన్ని జిరాక్స్ షాపులు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షా సమయం వరకు మూసివేయాలని తెలిపారు.




## నవభారత్ కళాశాల విద్యార్థిని విద్యార్థిలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**ప్రతి ఒక్కరూ పొదుపులు చేస్తూ ఆర్థికంగా ఎదగాలి**
**తెలియని ఆన్లైన్ లింకులపై క్లిక్ చేసి సైబర్ క్రైమ్ కు గురి కావద్దు**
**కెనరా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరామకృష్ణ**
**కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్**

భువనగిరి,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో,ఎస్.ఎస్.టి ఎన్జీవో ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన జరగగా ఈ






కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెనరా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీరామకృష్ణ మాట్లాడుతూ.ఆర్థిక వ్యవహారాలు,రిజర్వ్ బ్యాంకు గుర్తించిన సంస్థల ద్వారా ఫిక్స్ డిపాజిట్లు,పొదుపులు చేయాలని అధిక వడ్డీలకు ఆశపడి అపరిచిత,వ్యక్తులు పంపిన ఆన్లైన్ లింకులపై క్లిక్ చేయకూడదని సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ప్రీతి,ఎస్. ఎస్.టి ఏరియా కోఆర్డినేటర్ కె.నాగరాజు,కౌన్సిలర్లు, యుగంధర్,మహేష్, కరుణాకర్,శ్రీనివాస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో జరిగే రాష్ట సదస్సును విజయవంతం చేయాలి

### చిలుకూరులో రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

చిలుకూరు : ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)
ఈనెల 28వ తేదీన బుధవారం వరంగల్ పట్టణంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగే దేశపాలకుల విధానాలపై నేటి యువత కర్తవ్యం అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ జరిగే మంగళవారం ఏఐవైఎఫ్ నాయకులు చిలుకూరు సిపిఐ భవన్లో




సంబంధిత పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాటి ఎన్నికల సమయంలో యువత నిరుద్యోగులకు ఎన్నో రకాల హామీలు ఇచ్చి నేటి వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం కోటి ఉద్యోగాలను నింపాలని అన్నారు. వరంగల్ పట్టణంలో జరిగే రాష్ట్ర సదస్సులో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అనంతుల రాము, కడారు మధు, నాయకులు మాధవరపు రమేష్, రఫీ, సాయికుమార్, బాబా తదితరులు పాల్గొన్నారు

## నిఘా నేత్రాల నడుమ నేటి నుండి ఇంటర్ పరీక్షలు షురూ

### పకడ్బందీగా ఏర్పాట్లు... నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి నిరాకరణ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27, ( ప్రజా జ్యోతి ):
పకడ్బందీ ఏర్పాట్లు .. సీసీ కెమెరాల నిఘా నడుమ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనుండగా,ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించమని ఇంటర్ బోర్డు అధికారులు కఠినమైన నిబంధనలను అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించమని పరీక్ష కేంద్రాల సిఎస్ లు పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలలో ఒక విద్యార్థికి బదులు మరో విద్యార్థి పరీక్ష రాసిన, ఎవరైనా పరీక్షల్లో "కాపీ" కొట్టిన అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 50 కేంద్రాలలో 32,895 మంది ఇంటర్ ప్రథమ, ద్వితీయ,వొకేషనల్ కోర్సుల విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.ఇంటర్ పరీక్షలలో మిర్యాలగూడ పట్టణంలో "7" పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డు లో గల కే.ఎల్.ఎన్. జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కె.ఎల్.ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులో గల శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటిండెంట్ తో పాటు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది ఏర్పాటు,మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయం వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27 : రెంజల్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ తనిఖీ చేపట్టారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ మరియు కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని సూచనలను చేపట్టారు. విద్యార్థులకు ప్రతి ఒక్క సిలబస్ పై పూర్తి అవగాహనతో చదివి పరీక్షలకు సిద్ధంగా ఉండాలన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా, ధైర్యంతో పరీక్షలను రాయాలన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, కస్తూర్బా ప్రిన్సిపాల్ శ్యామల, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## తాహసిల్దార్‌ను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27 : ఇటీవల బదిలీపై రెంజల్ తహసిల్దార్ గా వచ్చినటువంటి ఎంఎ కలీం ను రెంజల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు సన్మానం చేపట్టారు. మంగళవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాహ సిల్దార్ గా ఎంఎ కలీం బాధ్యతలు చేపట్టడంతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యువజన నాయకులు కలిసి పూలమాల శాలువాతో తాహసిల్దారును సన్మానం చేపట్టారు. ప్రజలకు, నాయకులకు, అధికారులకు వారధిగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమం లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గైని కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ లోక కృష్ణ, నాయకులు శివ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి




రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బలరాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో పరీక్షల్లో విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతమంతమైన వాతావరణంలో పరీక్షలను రాసి, మంచి ఫలితాలను సాధించి, తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా, ధైర్యంతో పరీక్షలను రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం చిన్నప్ప, శ్రీనివాస్, సుష్మ, జ్యోతి, అయేషా, ఇర్ఫాన్, దాముల, జైనుల్, సంతోష్, సురేష్, సంతోష్, కృష్ణ, ఆంజనేయులు, సౌమ్య, మయూరి, శాంతి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు





రుద్రూర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద గల నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో సోమవారం శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఆలయం వద్ద గణపతి పూజ, యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. ఈ యజ్ఞ కార్యక్రమంలో పలువురు దంపద జంటలు పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇంకా 28, 29 వరకు శ్రీలక్ష్మి గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ బద్దం సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా శంకర్ ఫౌండేషన్‌కు రుణపడి ఉంటాం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్, ( టైలరింగ్ ) మగ్గం వర్క్ ను గత కొన్ని సంవత్సరాలుగా నేర్పిస్తున్నారు. మంగళవారం ఎన్జీవోఎస్ డే సందర్భంగా వారిని వీరి వద్ద శిక్షణ తీసుకుంటున్న మహిళలు సోనియా శంకర్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ బలే రావ్, వైస్ చైర్మన్ సోనియా బాలేరావు లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలు మాట్లాడుతూ పనిచేయాలని సంకల్పం ఉన్న నేర్పేవారు కావాలని, డబ్బులు ఇచ్చిన సరిగా పని నేర్పని ఈ రోజుల్లో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగానే మాకు టైలరింగ్, మగ్గం వర్క్ నేర్పడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సోనియా శంకర్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ బలే రావ్, వైస్ చైర్మన్ సోనియా బాలేరావు లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ ఇతర కాలనీలకు చెందిన 150 మంది మహిళల వరకు కుట్టు మిషన్లో శిక్షణ తీసుకున్నామని దీని ద్వారా తాము స్వయం ఉపాధి పొందుతున్నామన్నారు. మా కుటుంబం గడవడానికి మాకు టైలరింగ్, మగ్గం వర్క్ ను నేర్పిస్తున్న సోనియా శంకర్ ఫౌండేషన్ను ఏప్పటికి గుర్తుంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సోనియా శంకర్ ఫౌండేషన్ వద్ద టైలరింగ్, మగ్గం వర్క్ నేర్చుకుంటున్న , నేర్చుకున్న మహిళలు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వితరణ



ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని అడివిలింగల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు మంగళవారం గ్రామానికి చెందిన సివిల్ కానిస్టేబుల్ మేకలకాడీ శివయ్య పరీక్షల సామాగ్రి పంపిణీ చేసినట్లు హెచ్ ఎం శివ నరసింహారావు తెలిపారు. ప్రతి ఏడు మాదిరిగా ఈ సారి కూడా కీర్తి శేషులు మేకలకాడి గంగవ్వ జ్ఞాపకార్థం సందర్భంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్,పెన్సిల్స్ విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పదిలో మంచి జీపీఎస్ మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని శివయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదనోపాధ్యయులు శివ నరసింహ రావు, ఉపాధ్యాయులు అంజయ్య, విజయ్ కుమార్, మహేందర్, రమేష్, యాదయ్య, మూర్తి, కిషన్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్య పై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. కామారెడ్డి మండలం గర్గుల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మానసిక ఆరోగ్య అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు వీరబ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యమానికి మానసిక వైద్య నిపుణులు డా.జీ.రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యి విద్యార్థుల నుద్దేశించి మానసిక సమస్యల పై, పరీక్షా కాలంలో ఒత్తిడిని అధిగమించడం పై అవగాహన కల్పించారన్నారు. రోజు వారీ దినచర్య,పరీక్షా ప్రణాళికనుగుణంగా చదువుకోవటం లో మార్పులు, పరీక్షా సమయంలో ఒత్తిడి కి గురికావడం, పరీక్షల్లో ఫెయిల్ అయ్యినప్పుడు ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు అధిగమించాల్సిన తీరు, ఒంటరితనం లేకుండా ఉండటానికి, భ్రమల్లో గడపకుండా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఊహించుకోవడం లాంటి విషయాలపై కూలంకుషంగా గా వివరించారన్నారు. అంతే గాకుండా మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం చాలా ముఖ్యమని,మానసిక సమస్యలు ఎదురుకోకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించడం, అవసరమయ్యే కౌన్సిలింగ్ తీసుకోవడం చేయాలని, వారికి గానీ, వారి స్నేహితులకు గానీ మానసిక సమస్యలైన నిద్రలేమి, మతిమరుపు, ఓ సి డి, అధిక ఒత్తిడి, అతి కోపం, నిరాశ, నిస్పృహ, ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు రావడం, ఫిట్స్ లాంటివి ఎదురైతే వెంటనే పాఠశాలలోని తరగతి ఉపాధ్యాయుడు కి కలవడం లేదా దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వెళ్ళడం చేయాలని సూచించారు. ప్రతి రోజూ యోగా, మెడిటేషన్, ఆటలు ఆడటం లాంటివి చేయడం ద్వారా ప్రశాంతమైన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండవచ్చునని తెలిపారు. అంతకుముందు జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డా.వి.రాహుల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం నిర్వహిస్తున్నామని అవసరమయ్యే వ్యాధిగ్రస్తులకు చికిత్స తో పాటు కౌన్సిలింగ్ ఉంటుందని, విద్యార్థులు మొహమాటం లేకుండా వారికి మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా వైద్యులను సంప్రదించాలి అని, లేదా మానసిక ఆరోగ్య కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 14416 ని సంప్రదించ వచ్చునితెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్,ప్రసన్నలత,శ్రీపాద,పవన్ కుమార్,శ్రీదేవి విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక కొత్త బస్టాండ్ నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు కొనసాగిన 2 కె నడకను కలెక్టర్ ప్రారంభించారు. ఇట్టి 2 కె నడకలో వివిధ బ్యాంకు ఉద్యోగులు, యెన్.సి.సి., యెన్.యస్.యస్. విద్యార్థులు, పోలీసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ స్టేడియం ఆవరణలో కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా బ్యాంకులు కల్పిస్తున్న వివిధ పొదుపు పథకాలు, చక్రవడ్డీ, రుణ సౌకర్యాలు,బ్యాంకు సేవలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్ (ఆర్థిక నేరాల) బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపట్ల అవగాహనా పెంపొందించుకోవాలన్నారు. ఈ దిశగా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్ సుధీర్, జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ రవి కుమార్, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్వర్లు, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, తెలంగాణా గ్రామీణ బ్యాంక్, డిసిసిబి, ఆర్థిక అక్షరాస్యత కో ఆర్డినేటర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే అభిమానుల పాదయాత్ర

– కొనరావుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు
– షేక్ ఫిరోజ్ పాష



కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27) వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ తరపున గెలుపొందిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే అభిమానులు సీనియర్ కార్యకర్త కొనరావుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తో పాటు మంగపల్లి శోభన్ బాబు, తాళ్లపల్లి ప్రభాకర్, మంగళవారం వేములవాడ నుండి కామారెడ్డి జిల్లా బడా పహాడ్ దర్గా వద్దకు బయలు దేరడం జరిగింది. పాదయాత్రలో భాగంగా మార్గమధ్యలో రామారెడ్డి మండలం కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు వారిని ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొనరావుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ షేక్ పాషా మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపొందిన శుభ సందర్భంగా పవిత్రమైన దర్గా బడాపహాడ్ కు పాదయాత్రతో వస్తామని మొక్కులు చెల్లించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయణం మండల సీనియర్ కార్యకర్తలు ఫారుక్, రాహుఫ్, నామాల లింబాద్రి, బిపేట నర్సింలు, వడ్ల లక్ష్మి రాజ్యం,పిప్పరి గణేష్, అజ్జాన్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కృష్ణ చైతన్య గౌడ్



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి):- తాడ్వాయి మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కృష్ణ చైతన్య గౌడ్ (వెలుగు)ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా గాండ్ల మల్లేష్ (సాక్షి), మరియు సునీల్, ప్రధాన కార్యదర్శిగా కందాడి ప్రవీణ్ రెడ్డి (కే డిజిటల్), కార్యదర్శిగా నడిపి రాజకుమార్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా సంగేపు మురళి (ప్రజా జ్యోతి), ముఖ్య ప్రధాన సలహాదారులుగా సాయిబాబా (నవతెలంగాణ), నవీన్ రావ్ (ఆంధ్రప్రభ), ఎస్ నరేష్( దిశ), సభ్యులుగా అఖిల్ రెడ్డి ( జనశక్తి), ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్ మాట్లాడుతూ తాడ్వాయి మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అందరితో స్నేహభావంగా ఉంటూ , అంకిత భావంతో పనిచేస్తా అని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు, తాడ్వాయి మండలంలో ప్రెస్ క్లబ్ ఆఫీసు పెట్టామని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాడ్వాయి మండల ప్రెస్ క్లబ్ లో సంప్రదించవచ్చని తెలిపారు. అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు నెంబర్లు అందించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డేటా బేస్ రూపొందించుటకు ఉపాధ్యాయులు ఎపిక్ నెంబర్లను అందించవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. మంగళవారం డీఈఓ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మాట్లాడుతూ ఓటరు ఐ డి ఎపిక్ నెంబర్ ఇవ్వడంవల్ల ఎన్ని బ్యాలెట్ పేపర్లు ముద్రించాలో లెక్కించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ పేపర్ లను పంపుటకు వీలుంటుందని అన్నారు. పాఠశాలలో ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్ హాజరవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇక నుండి పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయుటకు మండల వారీగా సీనియర్ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. సెలవులు అవసరమైతే ముందస్తు అనుమతి తీసుకొని వెళ్లాలని, సీనియర్ అధికారుల ఆకస్మిక తనిఖీలో ఉపాధ్యాయులు గైర్ హాజరు ఉన్నట్లు గుర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి 18 నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని, సజావుగా, సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఇందుకు నియమించిన చీఫ్ సూపెరిం టెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ జూమ్ సమావేశంలో డీఈఓ రాజు, ఎంఈఓ లు, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి - 27 (ప్రజా జ్యోతి) నంబరు ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని ఎల్లారెడ్డి ఏఎస్సైలు సిద్ధికిని, విజయలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ప్రధానరహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. నంబరు ప్లేట్లు లేని పలు వాహనాలను యజమానులతో నంబర్ ప్లేటు వేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, లైసెన్స్ తప్పకుండా తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది అశోక్ గౌడ్, సిద్దూ ఉన్నారు.

## విద్యార్థుల స్వయం పరిపాలన



**మనోహరాబాద్,ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మంగళవారం, స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు అయి విద్య బోధనలు అందించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ప్రమొదిని,మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగ్ రావు,కల్యాణి,వర్షిణి, హారిక విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



**కొల్చారం ప్రజాజ్యోతి :** అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ మాధవి రామకృష్ణ గౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 9 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మాదవి రామకృష్ణ గౌడ్ దంపతులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో,రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, కిరణ్ గౌడ్,పాపగౌడ్, శివ కుమార్ గౌడ్,అరుణ్ గౌడ్ , నాగరాజు,శేఖర్,సత్యనారాయణగౌడ్,యాదగౌడ్ ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని పస్తాపూర్ మహీంద్రా కాలనీలోనీ ప్రాముఖ్య శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో 22 న దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభం జరిగింది. అందులో భాగంగా మంగళవారం స్వామి వారికి 108 కళాశాలతో అభిషేకం మరియు హోమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మహేంద్ర కాలనీ, ఆనంద్ కాలనీ, మంగ పురం కాలనీ, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ వెంకటేశ్వర నామస్మరణతో భజన చేస్తూ భక్తిపరవశంతో మునిగి పోయారు. మధ్యాహ్నం అన్న దాన్ని కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వ హించారు. సంతానం లేని శ్రీ మూర్తులకు గరుడ ప్రసాదం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహారెడ్డి, సంగారెడ్డి సెక్రెటరీ నచ్చం రాజేష్, వీరస్వామి, జీ ఎస్ నాయుడు, చంద్రకాంత్ రెడ్డి, టీ వై జె ఎఫ్ జహీరాబాద్ అధ్యక్షుడు జ్ఞానారెడ్డి, గ్రాడ్యుయేషన్ ఫోరం జహీరాబాద్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ పాటిల్, పుర ప్రముఖులు అల్లాడి వీరేశం, నరసింహారెడ్డి సాయిరెడ్డి విట్టల్ రెడ్డి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమ


**పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పి సి బి అధికారులు**



**మనోహరాబాద్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కళ్ళకల్ పరిశ్రమల నుంచి కాలుష్యం వెదజల్లుతుంటే పిసిబి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. జాతీయ రహదారికి కూతవేటు దూరములో ఉన్న మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వాయు కాలుష్యం పొగ రూపంలో వదులుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం, పరిశ్రమ నుంచి వదిలిన పొగ కాలుష్యం వల్ల రోడ్డుపై పాదాచారులు వాహనదారులు వెళ్లాలంటే పొగ కాలుష్యం మంచు రూపంలో కమ్ముకుందని తెలిపారు. ఒక కాలుష్యం వల్ల కల్లాకల్, గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. **పి సి బి ఈ ఈ వివరణ:** కళ్ళకల్, మహాలక్ష్మి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ పై మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు. ఎవరైనా గ్రామస్తులు పొల్యూషన్ వెదజల్లే పరిశ్రమపై ఫిర్యాదు చేస్తే పరిశ్రమపై తగు చర్యలు తీసుకొని. పొగ కాలుష్యం వెదజల్లకుండా నివారించేందుకు నోటీసులు జారీ చేస్తామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కుమార్ పాటక్ తెలిపారు.

# బిఆర్ఎస్‌ని భూస్థాపితం చేస్తాం మాజీ ఎమ్మెల్యే

- నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ
- మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మడి తూప్రాన్ మండల్ ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి



**మనోహరాబాద్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి )** ఉమ్మడి తూప్రాన్ మండల్ పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, 50 మందితో బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మంగళవారం, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంత రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీని భూస్థాపితం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పది సంవత్సరాలు పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ నిరుపేదలకు ఏమి చేయలేదని తన కుటుంబం స్వార్థం కోసమే పని చేసిందని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. 100కు 100% బి.ఆర్.ఎస్ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు తెలిపారు. కాంగ్రెస్ అంటే నిరుపేదలకు అండ అని 6 గ్యారంటీలు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కే వంట గ్యాస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని మైనంపల్లి హనుమంత రావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం, మనోహరాబాద్ మండలం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి తూప్రాన్ మండల్ ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణా రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. వీరితో సొసైటీ డైరెక్టర్లు జావిద్ పాశ, నవీన్, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు రంగు గణేష్ గౌడ్, నరిన్ రెడ్డి,చెట్ల గౌరారం మాజీ ఉపసర్పంచ్ శ్రీహరి గౌడ్, తోపాటు పలు గ్రామాల నుంచి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాగరాజుగౌడ్, కిష్టా గౌడ్, పలువురు ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దేవుడి మాన్యం... దొంగల రాజ్యం



- అనుమతులు లేకుండా చెట్ల అమ్మకం
- బడా నాయకుని అండతో దేవుడికే శఠగోపం

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక:** దేవాలయాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి కోసం పాటు పడాల్సిన వ్యక్తులే దేవుని మాన్యంపై కన్ను వేసి అక్రమంగా దోచుకుంటున్న సంఘటన కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దెడ గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయం నిర్వహణ కోసం గ్రామంలోని సర్వే నెంబర్ 105 లో 1ఎకరం 35 గుంటలు, 111 నెంబర్ లో 31గుంటలు కలిపి మొత్తం 2 ఎకరాల 26 గుంటల దేవుడి మాన్యం భూమి ఉంది. గ్రామానికి చెందిన పిట్టల కృష్ణ అనే వ్యక్తి కొన్నేళ్ళుగా కౌలుకు చేస్తూ ఆలయానికి కౌలు చెల్లిస్తూ వస్తున్నాడనీ తెలిపారు. ఈ క్రమంలో ఆ భూమిలో చెట్లు పెరగడంతో వాటిపైన గ్రామానికి చెందిన ఓ బడా నాయకుని కన్నుపడిందినీ ఎవరికీ తెలియకుండా దేవుడి మాన్యం లోని చెట్లను అమ్ముకుని సొమ్ము చేసుకోవచ్చని ఎవరూ అడగరని పథకం వేసి దేవుడు మాన్యం భూమిలో వ్యవసాయం చేస్తున్న కృష్ణ అనే వ్యక్తి సహకారంతో అక్రమంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సోమవారం చెట్లను నరికించి వేశాడనీ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలిసి పలువురు చెట్లను ఎందుకు నరికివేసారంటూ అడగగా ఒక బడా లిడర్ చెట్లను నరికి వేయమన్నాడని, ఆయన చెప్తేనే చేశానని కౌలుదారు సమాధానం ఇచ్చాడు. పలువురు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేష్, రెవిన్యూ ఇన్స్ స్పెక్టర్ బాలకిషన్ సంఘటన స్థలానికి చేరుకొని దేవుడికి సంభందించిన భూమిలో అక్రమంగా చెట్లను నరికి వేసిన విషయాన్ని నిర్ధారించారు. చెట్లను నరికి వేసిన వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ విషయమై చెట్లను నరికి వేయమని ఆదేశించిన సదరు లీడర్ ను వివరణ కోరగా చెట్లు నరికి వేసిన విషయం తనకు తెలియదనీ అన్నారు. ఇదిలా ఉంటే దేవుడు సొమ్మునే కాజేయాలని చూసిన వ్యక్తులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే విచారణ జరిపి చెట్ల నరికివేతకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని కోరుతున్నారు. ఇదే విషయమై ప్రజా జ్యోతి అటవీ అధికారులను వివరణ కోరగా చెట్లు కొట్టి వేసిన విషయం వాస్తవమేనని అనుమతి లేకుండా దేవుడు మాన్యం లోనీ చెట్లను నరికివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో పథకాలు అమలు

- ప్రజల క్షేమం కోసం ప్రభుత్వం కృషి
- నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి
- జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**కొల్చారం ప్రజాజ్యోతి:** పెద్దమ్మ తల్లి రేణుక మాతల ఆశీస్సులతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండల పరిధిలోని రాంపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి మరియు అలాగే చిన్న ఘనాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ వార్షికోత్సవానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్. నర్సాపూర్ మాజీ జెడ్పి సభ్యులు శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి,రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి, కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్, గంప లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి,దాకం యాదగిరి, నాగరాజు, రాంపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశం. ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 29న చలో ఆర్డిఓ కార్యాలయం భారీ ర్యాలీ ప్రదర్శన

- భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో చలో ఆర్డిఓ ఆఫీస్
- హారువులైన నీరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




**జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో హారువులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఫిబ్రవరి 29వ తేదీన ఉదయం 11 గంటలకు ఈద్గా ఎడ్ల బజార్ నుండీ హైవె రోడ్ గుండా బ్లాక్ రోడ్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు బారి ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరుగు తుంది. ఇట్టి ర్యాలీకి సీపీఐ జాతీయ కార్యవరగా సభ్యులు మాజీ ఎంపీ. అజిజ్ పాషా మరయూ సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు టి. నర్సింహ, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ లు రావడం జరుగుతుందాని సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ గతంలో హారువులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎన్నో సార్లు మెమోరాండాలు సమర్పించి న అధికారులు స్పందించక పోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. గతంలో ఎం ఆర్ ఓ, ఆర్డిఓ జిల్లా కలెక్టర్ జిల్లా ఇంచార్జి మంత్రులకు కూడా వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.అయిన వారు నిరుపేదల పైన కనికరం చూప లేదని ఆయన అన్నారు. ఒక ప్రక్కన భూబాకాసురులు ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తుంటే అధికారులు మాత్రం నిదుర మత్తులో ఉంటున్నారని ఆయన అన్నారు. నిరుపేదలు ఒకే కుటుంబంలో ముగ్గురు, నలుగురు, అన్న తమ్ములు, చిన్న చిన్న పిల్లలతో ఇరుకుగా ఉంటున్న ఇండ్లల్లో జీవనం కోన సాగిస్తున్నారు. కానీ వారి పైన అధికారులు కనికరం చూపకుండా కాలయాపనతో కాలం నెట్టు కొస్తున్నారని ఆయన అన్నారు. అధికారులకు ఇండ్ల స్థలాల కొరకై దరఖాస్తులు చేసుకుని ప్రజలు విసిగి పోయారని అందుకని ఇప్పటి కైనా అధికారులు స్పందించి హారువులైన నీరు పేదలకు ఇండ్ల స్థలలు ఇవ్వాలని లేని పక్షంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉందో అక్కడ ఎర్ర జండాలతో గుడిసెలు వేసుకుంటామని ఆయన అన్నారు.

## శ్రీ సాయి చైతన్య స్కూల్లో 12వ వార్షికోత్సవ వేడుకలు



- ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్
- విగ్రం‌శ్రీనివాస్ గౌడ్..



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట్ కేంద్రం లో శ్రీ సాయి చైతన్య పాఠశాలలో 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు.. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని అమ్మ ఒడి, గుడి ,బడి ద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహకం గురువులతో పాటు తల్లిదండ్రులు అందిస్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.. తరువాయి పాఠశాల విద్యార్థి విద్యార్థులు కళ ప్రదర్శనలు డాన్సులు నృత్యాలు చేసి వీక్షకులకు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్, భువనేశ్వర్ గౌడ్, ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, రసజ్ఞ, ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు సుభాష్ గౌడ్, దత్తు, సురేష్ గౌడ్ , నెంబర్ రామకృష్ణ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024
- డిజిటల్ లావాదేవీల పై అవగాహన,
- జిల్లా కలెక్టర్ రాజర్శి షా




**మెదక్ ప్రజాజ్యోతి :** ఈనెల 26 తేదీ నుండి మార్చి ఒకటో తారీకు వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించు ఆర్థిక అక్షరాస్య వారోత్సవాలను లీడ్ బ్యాంకు మెదక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలందరూ బ్యాంకు సేవలను వినియోగించుకోవడం మరియు బ్యాంకు లావాదేవీలు అనగా ఆర్థిక డిజిటల్ లావాదేవీల పట్ల అవగాహన మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా వ్యవహరించడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జెండా ఊపి 2k పాదయాత్రను ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి లీడ్ బ్యాంకు మేనేజరు నరసింహ మూర్తి ఏఫ్ ఎల్ సి కౌన్సిలర్ ,జిల్లా అధికారులు బ్యాంక్ అధికారులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## ఆల్ ది బెస్ట్

- ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సిద్దిపే ట జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రు లకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

## మూఢనమ్మకాలను నమ్మొద్దు

**సిద్దిపేట (జగదేవపూర్)ప్రజాజ్యోతి:** గ్రామాల్లో ప్రజలు మూఢనమ్మకలను నమ్మవద్దని, అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జగదేవపూర్ చంద్రమోహన్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి జగదేవపూర్ మండలం ధర్మారం గ్రామంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కళాబృందం కళాకారులు తమ ఆటపాటలతో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు మూఢనమ్మకాల ముసుగులో పడి జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజలు అన్ని రంగాల్లో పోటీతత్వం పెంచుకోవాలని కోరారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ లకు మెసేజ్ లు వస్తే ఎవరూ స్పందించవద్దని, ఓటీపీలు చెప్పవద్దని వివరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా యువత అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే తమ భవిష్యత్తు కోసం చదువుతోపాటు ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజు, మల్లేశం, గ్రామ యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ ధీర ఆంజనేయ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కొడంగల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల కార్గిల్ కాలనీలో నూతనంగా శ్రీ ధీర ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి శ్రీ ధీర ఆంజనేయ స్వామి విగ్రహము మరియు ధ్వజస్తంభం కార్యక్రమం మూడు రోజులపాటు మంగళవారం నుండి గురువారం వరకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేస్తూ మొదటిరోజు మంగళవారం మేళ తాళాలతో భగవాన్ నామ సంకీర్తనలతో ధ్వజస్తంభాన్ని పురవీధుల గుండా శోభాయాత్రగా నిర్వహించి కార్గిల్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధీర ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఊరేగించి అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామని అనంతరం గణపతి పూజ,



పుణ్యాహవాచకం, అఖండ దీపారాధన , ప్రతావ కలశ స్థాపన , సర్వతోభద్ర మండల ముఖ్యదేవత అగ్నిస్థాపన , తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తదుపరి పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజాది కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం కిరాణా అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ నాయక్, అంబికా టైలర్ , దశరత్ చారి, ఎస్ టి ఓ అశోక్ , తుకారాం , బిజెపి చంద్రప్ప , మాఫీ వెంకట్ , ఎం బాలరాజ్ , వెంకటయ్య మేస్త్రి , జంగం రవి, గాజుల బాబు , బసవరాజ్ , మరియు ఆలయ భజన మండలి సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం కింద చేపట్టిన పనుల లక్ష్యాలను పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):

జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద జరిగే పనుల లక్ష్యాలను వారం లోపు పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్ని మండలాల తహసీల్దార్, ఏం పి డి ఓ లకు ఆదేశించారు. మంగళవారం ఉదయం అన్ని మండలాల తహసీల్దార్ లకు, ఏం పి డి ఓ లకు, టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేబర్ ను మోబి లైజే చేయడం, ఉపాధి కలిపించడం, గ్రామానికి ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలనీ, ప్రతి గ్రామా పంచాయతీ లో బిల్డింగ్ ల ఎఫ్ టి ఓ ను జనరేట్ చేయాలని, పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల తహసిల్దర్లతో , ఏంపి డి ఓ లతో గ్రామాలలో జరిగే ఉపాది హామీ పనుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. రేపటి నుండి మొదలయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు మీ మండలం లో ఉండే పరీక్ష సెంటర్లను విసిట్ చేయాలనీ, అన్ని సౌకర్యాలు చెక్ చేసుకోవాలని, ప్రతి రోజు పరీక్ష జరిగే సమయం లో సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి కాపీ జరుగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా లో ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ జిల్లా లో హోర్డింగ్స్ , ఫ్లెక్సి లను 24 గంటలలో తొలగించాలని, ఎన్నికల నియమాలను పూర్తి స్తా యి లో పాటించాలని అధికారులను ఆదేశించారు.



ఈ టెలి కాన్ఫరెన్సు లో అన్ని మండలాల తహసిల్దారులు, ఎం పి డి ఓ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఆర్టిఏ నిబంధనలను విధిగా పాటిద్దాం

– లారీ ఓనర్స్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం

తాండూరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:–

ఆర్టిఏ అధికారుల నియమ నిబంధనాలను పాటించేందుకు లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం ఏకగ్రీవ తీర్మానం చేసింది. వచ్చేనెల మార్చి ఒకటి నుండి భారీ ట్రాన్స్ పోర్ట్ వాహనాలు మొదలుకొని, లోకల్ వివాహనాలలో (లారీలు, ట్రక్కులు)లలో అధిక తరలించే అంశంపై కీలక ప్రకటన చేశారు. లారీలలో అధిక లోడ్ నింపి తరలించేందుకు ప్రయత్నిస్తే ఇకనుంచి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాండూర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చించింది. తూకం ఆధారంగా అధిక లోడుతో వెళ్లిన వాహనాల ను తనిఖీ చేసి లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నిలిపివేసే చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్,ఎస్పీ, ట్రాన్స్పోర్ట్ అథారిటీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ గని, ఉ పాధ్యక్షుడు పి నర్సింలు, కార్యదర్శి అఫ్రోజ్, అడిషనల్ జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ షకూర్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం పాల్గొన్నారు.



# విద్యార్థులపై పెద్దల ఆశీస్సులు ఉండాలి

–అందర్నీ ఆకర్శించిన ఫ్యామిలీ ఫెస్టివల్

– తల్లిదండ్రులపై గౌరవాన్ని పెంచేందుకే :పాఠశాల ప్రిన్సిపల్ మదన్

తాండూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి

విద్యార్థులపై పెద్దల ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతోనే ఫ్యామిలీ ఫెస్టివల్ కార్యక్రమాన్ని చేపట్టామని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మదన్ పేర్కొన్నారు. తాండూరు పట్టణం ఆదర్శనగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి ఏటా చివరి మాసంలో ఫ్యామిలీ ఫెస్టివెల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. పేరెంట్స్ ఫెస్టివల్లో భాగంగా విద్యార్థుల అమ్మానాన్నలతో పాటు అమ్మమ్మ నాన్నమ్మ తాతయ్యలతో బాంధవ్యాలను వివరించే విధంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం ఎంతో విజయవంతమని చెప్పారు. విద్యార్థులకు పెద్దల పైన ఉండే గౌరవాన్ని పెంపొందించెందుకే తాతయ్య అమ్మమ్మ, నానమ్మ ,అమ్మ నాన్నల పాదపూజ కార్యక్రమాన్ని చేపట్టి సాంప్రదాయ పద్ధతులు పాటించిన వారికి బహుమతులు అందజేశామని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ వివరించారు.





అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో కుటుంబ విలువలు దూరమవుతున్న నేటి తరుణంలో శ్రీచైతన్య పాఠశాల స్మార్ట్ లివింగ్ కార్యక్రమం ద్వారా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజా నిర్వహించి ప్రేమానురాగాలతో తల్లిదండ్రులకు బహుమతులు అందజేసిన విద్యార్థులు ఆప్యాయతలు చాటుకున్నారు. అదేవిధంగా పలువురు విద్యార్థులకు తైక్వాండో మాస్టర్ మనోహర్ ద్వారా ప్రో శాఖ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్ వీరస్వామి డీన్ శివరాం రెడ్డి , సి బ్యాచ్ ఇంచార్జ్ అనన్య, ప్రైమరీ ,ప్రీ ప్రైమరీ ఇంఛార్జిలు సుమేరా, అనిత, విజయ్ కుమార్, షబ్బీర్,సంజీవ్ ,జనార్ధన్ ,శివశంకర్, విజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల జోలికి రావద్దు

కొడంగల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :

తెలంగాణ ప్రజా గాయని, అరుణోదయ సంస్కృతి సమైక్య తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క మాట్లాడుతూ అభివృద్ధి కొరకు అసైన్డ్ భూములను ఇవ్వాలని తాసిల్దార్ మరియు ఉన్నత అధికారులను కోరడం జరిగిందని ఈ సర్వే నంబర్ రైతులందరూ కలిసి మాకు ఈ భూమి తప్ప వేరే జీవనాధారం లేదు అని క్రింది నుండి పై స్థాయి వరకు మా సాగు భూములు ఇవ్వమని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందిని వీళ్ళ పూర్వీకులు గత 3 తరాల నుండి సాగు చేసుకుని జీవిస్తున్న తరుణంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ (పేదరిక నిర్మూలన) పథకంలో భాగంగా 1970–72 సంవత్సరంలో ఈ సాగు భూములకు పట్టాలు కల్పించింది. ప్రస్తుతం వీళ్ళందరూ జీవన ఆధారంగా చేసుకుని బతుకుతున్న కుటుంబాలకు ఎటువంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా 24.02.2024 శుక్రవారం రోజు ఈ 19 సర్వే నంబర్ లో గిర్దవారి మరియు వారి సర్వే బృందం, కొంతమంది రాజకీయ నాయకులు కలిసి సర్వే చేయడానికి వచ్చారన్నారు .19 సర్వే నంబర్ రైతులందరూ కలిసి మూకుమ్మడిగా నోటీసులు, సమాచారం ఇవ్వకుండా ఎలా సర్వే చేస్తారని అడుగుతున్న, అడ్డుకున్న వీళ్లపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు. కాబట్టి విషయాన్ని ముఖ్యమంత్రి గారికి తెలియజేసి సాగులో లేని భూములను తీసుకొని అభివృద్ధి చేయాలని, దౌర్జన్యం చేసిన అటువంటి అధికారులను, రాజకీయ నాయకులను చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించి, నిరుపేద, దళిత బహుజన రైతుల భూముల దగ్గరికి పోకుండా ప్రకటించాలని మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు కానీ ఇక్కడ 47 కుటుంబాలు ఎస్సీ (మాదిగ), బుడగ జంగం, వడ్డెర, బీసీ కులాలకు చెందిన 400 మంది జనాభా 74 ఎకరాల17 గుంటల విస్తీర్ణం ఈ రైతులందరూ ఈ



సాగుభూముల పైనే ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అసైన్ భూములకు పూర్తిగా హక్కులు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉ న్న భూములను లాక్కోవటం ఏమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పట్లోల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్స్ క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలి

– శిక్షణ కేంద్రంలో బేసిక్ విషయాలు తెలుసుకోవాలి

– జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):

శిక్షణ కానిస్టేబుల్స్ పోలీసు శిక్షణ కేంద్రంలో కొత్త విషయాలు నేర్చుకోవడానికి ప్రయత్నించాలని జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో




మంగళవారం (ఏఆర్ ఎస్ సి టి పి సి ఎస్) ఏ ఆర్ స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ ల 9 నెలల శిక్షణ ప్రారంబోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏఆర్ ఎస్ సి టి పి సి ఎస్ లు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. 2024వ బ్యాచ్ కు చెందిన ఆసిఫాబాద్ నుండి 55, రామగుండం నుండి 109, సిద్దిపేట నుండి 60 మొత్తం 224 మంది ఏ ఆర్ ఎస్ సి టి పి సి ఎస్ అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. పోలీస్ నోటిఫికేషన్ వెలువడిన అనంతరం పోలీస్ ఉద్యోగ ఉత్తీర్ణత సాధించడం కోసం కొన్ని లక్షల మంది నిరుద్యోగులు అహోరాత్రులు కష్టపడి చదివి ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తారన్నారు. అందులో కొందరికే ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందన్నారు. మీరూ అందులో ఉన్నారన్నారు. తెలంగాణ పోలీసులకు బెస్ట్ పోలీస్ గా దేశం లోనే సముచిత స్థానం ఉ ఒదన్నారు. ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్న ఎస్ సి టి పి సి లు ఖ్యాతిని ఉన్నతంగా నిలబెట్టాలన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి ట్రైనింగ్ సమయం చక్కని అవకాశం అన్నారు. స్వీయ క్రమశిక్షణను పాటించాలి. నూతనంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీస్ వృత్తి ఉ న్నతమైనదన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ట్రైనింగ్ సమయంలో ఇండోర్, అవుట్ డోర్ ట్రైనింగ్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవుట్ డోర్ ట్రైనింగ్ లో భాగంగా యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్, డ్రిల్, ట్యాక్టికల్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, జీపీఎస్, వెపన్ ట్రైనింగ్ తదితర యాక్టివిటీస్ ఉంటాయన్నారు. ఇండోర్ ట్రైనింగ్ లో భాగంగా చట్టాలపై అవగాహన, లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ, జెండర్ సెన్సిటైజేషన్, వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్ ట్రైనింగ్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తారన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలన్నారు. సమర్థత, వృత్తి నైపుణ్యం, నీతి నిజాయితీ తో విధులు నిర్వర్తించాలన్నారు. ట్రైనింగ్ రూల్స్ అండ్ రేగులేషన్స్ అన్నీపాటించాలన్నారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత వహించాలన్నారు. కానిస్టేబుళ్లు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పని చేస్తారని, పోలీస్ డెపార్ట్ మెంట్ లో వారి పాత్ర కీలకమన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్, వికారాబాద్ డిఎస్పి అంజయ్య, తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, డిటిసి డిఎస్పి విజయ్ కుమార్ , ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు , ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

సంబంధిత అధికారులకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆదేశాలు.

బాలానగర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)

కూకట్ పల్లి నియోజకవర్గంలోని చెరువులు గత పాలకుల భూ దాహానికి బలై కబ్జాకు గురై అన్యాక్రాంత మవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసాలు ఏర్పర్చడం వలన బుగర్భ జలాలు అవిరవుతున్నాయని వాటిని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బోయిన్ చెరువును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కలిసి వారు పరిశీలించారు .అక్కడి చెరువు కబ్జా చేయడం గమనించి, మండల రెవెన్యూ సర్వేయర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు, ఈ చెరువుకు సంబందించిన కబ్జా గురించి సమగ్రమైన రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. కబ్జాల్లో వున్నావారు ఎవరైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. ఇక ముందు ఎవరైనా కబ్జా కు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## సీసీ రోడ్డు లను పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో పూర్తయినా సిసి.రోడ్డు నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రాజీవ్ గృహకల్ప వార్డు మెంబర్ శ్రీకళ, స్థానిక నాయకులతో, మహిళా నాయకురాళ్ళతో కలిసి



పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో సిసి. రోడ్ల నిర్మాణానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. స్థానికవాసులు మిగిలిన సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టగలరని విజ్ఞప్తి చేశారు. స్థానికవాసులు కాలనీలోని సమస్యలను రాగం నాగేందర్ యాదవ్ విన్నవించగా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన డ్రైనేజీ సమస్యలను సత్వరమే చర్యలు చేపట్టే విధంగా వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి తో స్వయంగా చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ, చంద్రకళ,యోగి, మహేందర్,సుధాకర్, బసవయ్య, షఫీ,హరి, శ్రీను,సురేష్, సత్తర్, వెంకట్ రెడ్డి,కుటుంబరావు,జమ్మయ్య, మహిళా నాయకురాళ్లు దీప, కుమారి, సుధారాణి, గౌసియా, ఫాతిమ, శశికళ, సుజాత, స్వరూప, కళ్యాణి,లక్ష్మి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి

**విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు కోసం పోటితత్వాన్ని కొనసాగించాలి**

**తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మ్యాజిక్ బసు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ.**

చేవెళ్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ఇండియాతో కలిసి ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ ఎలిషేబా పాల్గొన్నారు. ఎలిషేబా కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత మాట్లాడుతూ...ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉ ఒడాల్సిన పోటీ నైపుణ్యతను భవిష్యత్తు ప్లానింగ్ గురించి వారు మాట్లాడారు. విద్యార్థుల లక్ష్యాలను గుర్తు చేస్తూ ఉద్యోగ అవకాశాలపై వారికి మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థుల



జీవితంలో స్థిరపడడానికి ఉద్యోగ వేటలో ఎదురయ్యే ఇంటర్వ్యూలు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనురాధ పోటీ ప్రపంచంలో విద్యా ఉద్యోగ అవకాశాల్లో ఉన్న అంతరాలను విద్యార్థులతో ప్రస్తావించారు. విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రపంచీకరణ భవిష్యత్తు కోసం పోటీతత్వమే విద్యార్థులకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ రూప్నా రవీంద్రన్ ఫ్యాకల్టీ సభ్యులు డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాం చేసి చూపిస్తాం..అభివృదే ప్రధాన లక్ష్యం

వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):

చేవెళ్ల ఫర్హా కాలేజ్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా మరో రెండు ఉచిత పథకాలు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రూ.500 గ్యాస్ పథకాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా



ప్రారంభం చేయన్నున శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన చేవెళ్ల సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ సైన్యం.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం.రేవంత్ రెడ్డి చేతులమీదుగా రెండు పథకాలను ప్రారంబించడం మనకు గర్వకారణమన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు,ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వైద్యసేవలు వంటి పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక వేసులుబాటును కల్పిస్తామని అన్నారు.ఈ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు,ప్రభుత్వం వచ్చాక మొదటి సరిగా మన సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున ఈ సభకు కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా కదిలి వెళ్లడం జరుగుతుందని.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

Karimnagar 10_Khammam -11.qxd 27-02-2024 07:00 PM Page 1



# మాజీ ఎమ్మెల్యేకు పితృ వియోగం

- సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు
- తండ్రి నేత్రాలు దానం చేసిన చందర్



**గోదావరిఖని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి కోరుకంటి మల్లయ్య(82) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ లోని ఆయన నివాసంలో మల్లయ్య పార్థీవ దేహాన్ని ఉంచారు. గతంలో మల్లయ్య సింగరేణిలో పని చేసి రిటైర్డ్ అయ్యారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా చందర్, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి, తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ ద్వారా మల్లయ్య నేత్రాలను హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుకంటి చందర్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, కార్యదర్శి బంక కళావతి, ప్రతినిధులు బంక రామస్వామి, రాజేందర్, సారయ్య, భిక్షపతి, బెనిగోపాల్ త్రివేది, అన్నపూర్ణ త్రివేది, చంద్రమౌళి, ముకుందరెడ్డి, దయానంద్ గాంధీ, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బొళ్ళ చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మల్లయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. చందర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# బండిపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు




**కథలాపూర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు. మంగళవారం అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాహిత యాత్రలో భాగంగా బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎంపీగా గెలిచి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎక్కడ అభివృద్ధి చేశావని ప్రశ్నించారు. మత రాజకీయ చిచ్చులు పెడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం మానుకోవలన్నారు. సంజయ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు కాయతీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ సభ్యులు తోట్ల అంజయ్య, వెలిచాల సత్యనారాయణ, అల్లూరి దేవరెడ్డి, అల్లకొండ లింగగౌడ్, వెగ్యరపు శ్రీహరి, కల్లెడ గంగాధర్, ఊరుమాండ్ల కృష్ణమచారి, జవ్వాజి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు కాశవత్రి వంశీ, ఆకుల సంతోష్, రాధాకృష్ణ, లావుడ్యా రాజేష్, న్యావనంది శేఖర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖని సమ్మక్క జాతర విజయవంతం

- దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ కాంతా రెడ్డి




**గోదావరిఖని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** గోదావరి నది సమీపంలో మూడు రోజుల పాటు జరిగిన సమ్మక్క,సారలమ్మ జాతర విజయవంతం అయిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఓ కాంటారెడ్డి, జాతర కమిటీ అధ్యక్షులు పిన్నింటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జాతర ఆదాయం రూ.48,86,509 వచ్చిందని, సోమవారం గోదావరిఖని బి గెస్ట్ హౌస్ సమీపంలోని సారలమ్మ దేవాలయంలో హుండీలను లెక్కించామన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.48,86, 509లు, హుండీ ఆదాయం రూ. 29,44,489లు,టెండర్ల ద్వారా రూ. 13,84, 350లు, టికెట్ల ద్వారా రూ.5,57,670లు,వెండి 1 కిలో 800 గ్రాములు,బంగారం 12 గ్రాములు కలిపి మొత్తం రూ.48,86,509లు వచ్చినట్లు తెలిపారు. దీనిలో విదేశీ కరెన్సీ 23 అమెరికా డాలర్లు వచ్చినట్లు చెప్పారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటుచేసిన పోలీసు శాఖకు జాతర ఏర్పాట్లు చేసిన సింగరేణి యాజమాన్యం ఎన్ టి పి సి యజమాన్యం తోపాటు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్ల క్రితం జరిగిన సమ్మక్క జాతర ఆదాయం రూ.47,85,369లు తో పోల్చితే రూ.1140లు అదనంగా వచ్చినట్లు చెప్పారు.విలేఖరుల ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు మోహన్ రెడ్డి, జక్కినేని కనకయ్య, ముక్క రాజయ్య ,నగేష్ ,సంతోష్, దేశ బోయిన నారాయణ, బంగారి రాజయ్య పాల్గొన్నారు.

# పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27:** రామగుండం పోలీస్ కమీషనరెట్ పరిధిలోని పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజీ) కమీషనరెట్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీలించారు. వాహనల పనితీరు, నిర్వహణపై రామగుండం ఎంటిఓ కన్నం మధు, బెల్లంపల్లి ఎంటిఓ శ్రీనివాస్ లు నివేదిక సీపీ గారికి అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు కు తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, ఎం టిఓ లు, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఓసీపీ ఫైవ్‌ను సందర్శించిన సింగరేణి సేఫ్టీ జీఎం

**గోదావరిఖని, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** సింగరేణి జిఎం సేఫ్టి(ఆర్.జి రీజియన్) కే.రఘు కుమార్ మంగళవారం జీ.డి.కే ఓసి 5 ని సందర్శించారు. ఓ సి పి లో తీసుకుంటున్న భద్రతా చర్యలను పరిశీలించారు.రక్షణ కు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించాలని, ప్రతి ఒక్కరు రక్షణ పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సేఫ్టీ జిఎం తో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్, వెంకట్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ రామస్వామి , కాలిరీ మేనేజర్ అనిల్ గాబలే , సేఫ్టీ ఆఫీసర్ సార్ పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేర చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- నేరస్థులకు శిక్ష పడే విధంగా చేసి కన్వెన్షన్ రేట్ పెంచాలి
- నేర నిరూపనకు సాక్షాదారాలను పకడ్బందీగా సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా చేయాలి
- ప్రతి కేసుపై పై అదికారుల పర్యవేక్షణ ఉండాలి





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 27:** సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజీ) సూచించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీ లు, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీయూఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పై, ఫోరెన్సిక్ సైన్స్ పై, శాస్త్రీయ ఆధారాల పై మరియు కేసుపై సమగ్రమైన పూర్తి పట్టు సాధించి తద్వారా నేర పరిశోధనలు చేయాలి.ఇన్వెస్టిగేషన్ లో అలసత్వం ప్రదర్శించకూడదు. పరదర్శకంగా విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా చేయాలి. సమయానుకూలంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రొయాక్టీవ్ పోలీసింగ్ తో విధులు నిర్వహించాలన్నారు.

**ఎన్నికల సమయంలో నమోదైన కేసులు పూర్తి చేయాలన్నారు**

ఇతర జిల్లాల, రాష్ట్రాల సంబందించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని ఎన్ బి డబ్ల్యు ఎస్ లను ఎజ్జిక్యూట్ చేయాలి అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలి. పిడిఎస్ రైస్ ,ఐడి లిక్కర్ ,గంజాయి , ఇతర ఆర్గనైసేడ్ క్రైమ్ లపై, చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. పోలీస్ స్టేషన్ ల వారిగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, అమ్మేవారు, తాగే వారి జాబితా, గుడుంబా తయారు చేసేవారు, అమ్మే వారి, గుడుంబా తయారికి వాడె బెల్లం అమ్మేవారి, రవాణా చేసే వారి జాబితా సిద్దం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికపుడు ఎస్ హెచ్ ఓస్ ఏం జరుగుతుంది అనే సమాచారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి, ఏదైనా సమస్య వస్తే దాని పరిష్కారా మార్గం తెలిసి ఉండాలి సరైన సూచనలు ఇస్తూ వారికి చేయు విధులపై సరైన అవగాహన చేస్తూ, ఎం చేయాలో క్లుప్తంగా తెలిసేలా చూడాలి. ప్రతి ఒక్కరు తాము చేసే విధులపై పూర్తి అవగాహన కలిగి యుండాలి అని అధికారులకు సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేంటనే ఘటన స్థలంకి వెంటనే వెళ్ళాలి. పరిస్థితి లు అదుపులో ఉండేలాగా చూడాలి. సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా, పొల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, అసత్య ప్రచారాలు, వ్యక్తిగత మైన, మతపరమైన విద్వేషాలు కలిగించి, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా సోషల్ మీడియా లో పోస్ట్ లు పెడితే చట్టపరమైన కఠిన పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర విచారణ అధికారి కేసులలో శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ప్రతి దరఖాస్తులో పారదర్శకంగా ఎంక్వైరీ చేసి అట్టి రిపోర్టును సిసి టిఎన్ఎస్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి వారం పోలీస్ స్టేషన్ లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలి. కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు నిందితులకు శిక్ష పడేలా నేర సంఘటన లో జరిగిన నిజం చెప్పే లాగా సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు.

ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జి లు ,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో సమాచార వ్యవస్థ ను పటిష్టం చేసుకోవాలి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతలపై ప్రత్యేక నిఘా, ప్రభావిత గ్రామలని సందర్శించడం, సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయం చేస్తూ నిఘా ఉంచాలి. ఫెర్రీ పాయింట్స్ పై నిఘా ఉంచాలి, కూబింగ్ ఆపరేషన్స నిర్వహణ, ఆకస్మిక తనిఖీ లు, నాఖ బందీలు, ఏరియా డామినేషన్, ఆర్ఓపి లు నిర్వహించాలి. మావోయిస్టు సానుభూతిపరులు మిలిటెంట్లకి కౌన్సిలింగ్ నిర్వహణ, వారి కదలికలపై నిఘా ఉంచాలి. ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఐపీఎస్, గోదావరిఖని ఏసిపి ఏం.రమేష్, పెద్ద పల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్. వి. రాఘవేంద్రరావు, సిసిఎస్ ఏసిపి భోజ రాజు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు,సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# దళిత బంధు డబ్బులు ఆపింది బీఆర్ఎస్ పార్టీయే

- హుజురాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు




**హుజురాబాద్ / ప్రజాజ్యోతి :** హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు పథకం ఆగడానికి కారణం ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని, కావాలనే దళితులను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకాన్ని బంద్ చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, అధికారంలో వాళ్లు ఉన్నప్పటికీ ఎందుకు దళిత బంధు డబ్బులను విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కావాలనే దళిత బంధు డబ్బులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆపడం జరిగిందని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విధులు సక్రమంగా చేయకుండా చేసి సెలవు పై వెళ్లే విధంగా చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీయే అని ధ్వజమెత్తారు. దళిత బంధు డబ్బులు విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగానే ఉందని ఇలాంటి రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోల్లు బాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నియోజకవర్గ చైర్మన్ కుర్ర శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు యేముల పుష్పలత మైనారిటీ పట్టణ అధ్యక్షులు యండి అఫ్సర్ హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల హుజురాబాద్ హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు మరియు ఆదేపు ఐలయ్య బండారి సదానందం రాంచంద్రం టేకుల శ్రావణ్ జక్కుల రమేష్ నర్సింగ్ బోరగాల రాజయ్య సోల్లు సునిత చల్లూరి విష్ణువర్ధన్ యండి సాదిక్ యండి రియాజ్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డి, జువ్వాడి నర్సింగ్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) :** మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం శాస్త్రి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరో రెండు గ్యారెంటీలు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, రెండు వందల యూనిట్ల కరెంటు ఫ్రీ ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు ల ఫోటోలకు పాలాభిషేకం చేశారు .అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు గ్యారెంటీ పథకాలపై ఎలక్షన్లో హామీ ఇచ్చామని అదేవిధంగా వెంటనే గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందజేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపణలు మానుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులు అవినీతి ద్వారా రాష్ట్రం అప్పులో ఊబిలో ఉందని దానిని రేవతి రెడ్డి ప్రజలకు అన్ని సౌకర్యాల కల్పన, ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని, ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ లు మర్రి సహదేవ్, రాజయ్య, మార్గం గంగాధర్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పిప్పర రాజేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ,ఎర్రోళ్ల హనుమాన్లు, చరణ్ సింగ్, కొమ్ముల సంతోష్, శంకర్, జాజాల రాజ్కుమార్, సుంకేట ఆనంద్ , షేక్ మొహమ్మద్, షకీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు

- తూము జలపతి




**రుద్రంగి ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** మంత్రి పొన్నం పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు అని రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి అన్నారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎంపీ బండి సంజయ్ పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం సెంటిమెంట్ తో కరీంనగర్ ఎంపీగా గెలిచి గడచిన ఐదేళ్లలో మతం పేరుతో యువతను రెచ్చగొట్టడం తప్ప కరీంనగర్ నియోజకవర్గానికి చేసిందేమిటని ప్రశ్నించారు.గతంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంటులో కొట్లాడి పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చేసిన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే మీరు సంస్కారం ఏంటో తెలుస్తుందని మండి పడ్డారు.కేవలం మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మానేసి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు రాముడు అవతారమెత్తి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.వంకర భాషను మాట్లాడం మానుకొని పద్ధతిగా ప్రవర్తించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో డీసీసీ కార్యదర్శి చేలుకల తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి,మండల శాఖ ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ,పల్లి గంగాధర్, సిరికొండ రవీందర్,తర్రె లింగం, గంధం మనోజ్, అక్కేనాపెల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, శెంకర్, గంగా నర్సయ, జెలందర్, మహేష్,శివ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాయనున్న 16,577 విద్యార్థులు.
- జిల్లా వ్యాప్తంగా 97 పరీక్షా కేంద్రాలు
- పరీక్షల నిర్వహణకు వేల మంది అధికారులు
- పరీక్షా సమయంలో అధికారులందరూ ఐడి కార్డ్ ధరించాలి
- జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఫిబ్రవరి 27:
జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖా అధికారులకు ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలిసారిగా పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు హాజరవుతున్నందున, విద్యార్థులలో పరీక్షల వ్యవస్థ పై విశ్వాసం కలిగేలా పరీక్షల నిర్వహణ ఉండాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 10,148 మంది, ప్రయివేటు పాఠశాలల నుండి 6,429 మంది, ప్రయివేటుగా 279 మంది, మొత్తంగా 16,577 మంది పరీక్షలు వ్రాయనున్నట్లు, వీరిలో 8,532 మంది బాలురు, 8,045 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసి, 97 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 98 మంది శాఖా అధికారులు, 1,983 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 53 జోన్లుగా, 6 రూట్లుగా విభజించి, 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 97 సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలన్నారు. కనీస మందులతో ఏఎన్ఎం, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వాటర్ బాయ్ నుండి చీఫ్ సూపరింటెండెంట్ వరకు పరీక్షల విధుల్లో ఉన్న వారందరూ ఐడి కార్డులు ధరించాలన్నారు. 18 మార్చి నుండి పదో తరగతి పరీక్షలు జరుగనున్నట్లు, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఇన్విజిలేటర్లు పరీక్షకు ఒక గంట ముందుగా చేరుకోవాలన్నారు. ఉదయం 9.35 నిమిషాల తర్వాత పరీక్షకు అనుమతించవద్దని ఆయన తెలిపారు. విద్యార్థులు, అధికారులు, సిబ్బంది అందరికి ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలో విధుల నిర్వహణ అధికారులకు సంబంధించి బంధువులు ఎవ్వరు పరీక్షలు వ్రాయట్లేదని ధ్రువీకరణ తీసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లకు లాటరీ పద్ధతి ద్వారా గదుల కేటాయింపు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించవద్దని ఆయన అన్నారు. ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీలో విద్యార్థి హాల్ టికెట్ నెంబర్ వ్రాయించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో




సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలన్నారు. గోడ గడియారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రశ్నాపత్రాలు సిసి కెమెరాల నిఘాలో తెరవాలన్నారు. ఎక్కడ ఎటువంటి చిన్న తప్పిదం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, విద్యా శాఖ అసిస్టెంట్ కమిషనర్ ధనా, మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, రాములు, ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, నారాయణ, చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణ సజావుగా జరిగేలా చీఫ్ సూపరింటెండెంట్లు పని చేయాలి

– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):
జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సుఫరింతెన్డేంట్లు పూర్తి బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు విద్యా శాఖా అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డేంట్లు, మండల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన




అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా లో మార్చ్ 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే 10వ తరగతిపరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా రూల్ ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలులోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశం లో డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ , మండల విద్యాదికారులు , ప్రదానోపాద్యాయు లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామికి ఎక్సలెన్సీ అవార్డు...

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి):
జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్యాల బాలస్వామికి అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు- 2024 కు ఎంపిక చేశారు.అతిథి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా మాసపత్రిక




ఎడిటర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నత అధికారులు,ప్రొఫెసర్లు,వివిధ విద్యాసంస్థల ప్రముఖులు,జర్నలిస్టులకు ఈ అవార్డులను సోమవారం రాత్రి హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ ఆడిటోరియంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రాందాస్ ల చేతులమీదుగా బాలస్వామి ఈ అవార్డును స్వీకరించారు. సీనియర్ జర్నలిస్టు విభాగంలో “అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు- 2024” అందుకోవడం జరిగిందని బాలస్వామి తెలిపారు.

## ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా భారత్

మొదటిపేజీ తరువాయి..

న్యూ డ్రై డాక్ ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ, పుతువైపేన్‌లోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ రోజు, భారతదేశం ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా మారుతున్నప్పుడు, దేశ సముద్ర బలాన్ని పెంచడంపై దృష్టి పెడుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టులు దేశంలోని దక్షిణ ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడానికి సహాయపడతాయని ఆయన అన్నారు. దీంతో తిరువనంతపురం పోలీసులు ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. అంతర్జాతీయ టెర్మినల్‌కు వెళ్లే వారు వెంపాలవట్టం, చక్కా ఫ్లై ఓవర్, ఈంచక్కల్ వద్ద ఉన్న అనంతపురి హాస్పిటల్ సర్వీస్ రోడ్డు మీదుగా వెళ్లాలని తెలిపారు.



# పాలేరు చేరుకున్న విజయ సంకల్ప యాత్ర

దేశం అభివృద్ధి చెందాలంటే మోడీ ఉండాల్సిందే

సముద్ర గర్భంలో శ్రీకృష్ణుడి పూజించిన మోడీ కారణ జన్ముడు

పాలేరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి
ఢిల్లీలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడి ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 370 కి పైగా పార్లమెంటు సీట్లు గెలిచి మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే అన్నారు.పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు మేక సంతోష్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం పార్టీ శ్రేణులతో సంకల్ప సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో చేపట్టిన విజయ సంకల్పయాత్ర పార్లమెంటు అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలో అధికారం లేకపోయినా ఖమ్మంలో ఎమ్మెల్యే అభ్యర్థులు లేకున్నా వికసిత్ భారత్ కావాలని మోడీ పది వేల కోట్లను జాతీయ రహదారికి కేటాయించారనివిశ్వకర్మ ద్వారా రుణాలు,ఉజ్వల పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి ప్రోత్సహించారన్నారు.దేశ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలతో ఉండాలని 2182 వరి మద్దతు ధర,ఎకరానికి 20 వేల సబ్సిడీ ఎరువులు,కిసాన్ ఛానల్,పంట రవాణాకు కిసాన్ రైలు,15 లక్షల కోట్ల రూపాయలతో రైతులకు రుణాలు,సంక్షేమం దృష్ట్యా ఫసల్ బీమా యోజన వంటి పథకాలను అమలు చేశామని వెల్లడించారు.

మహిళల ప్రాతినిధ్యం పెంచిన మోడీ..!
కొత్త పార్లమెంటు భవనంలో 33 శాతం మహిళలకు ప్రాతినిధ్యం వహించేలా మోడీ కృషి చేయడం మహిళల పట్ల ఉన్న గౌరవాన్ని పెంచారని కొనియాడారు.73 వయసులోను 18 ఏళ్ల యువకుడుగా అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా ప్రధాని మోడీ పనిచేస్తున్నాడని వివరించారు.ద్వారక నగరంలోని సముద్ర గర్భంలో మూడు వందల అడుగుల లోతులో వెళ్లి శ్రీ కృష్ణుడికి పూజించిన మోడీ కారణ జన్ముడని ఆయన అవసరం దేశ ప్రజలకి ఉందని అన్నారు.అయోధ్య లో రామాలయ నిర్మాణానికి ఖమ్మం జిల్లా ప్రజలు సహకరించడమే కాకుండా పెద్ద ఎత్తున రైలు మార్గం ద్వారా రాముడిని సందర్శించారని తెలియజేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాద్రి రాముడు సన్నిధి నుండి మొదలైన విజయ సంకల్ప యాత్ర భద్రకాళి పాదాల దగ్గర ముగుస్తుందని తెలిపారు.దేశంలో కాంగ్రెస్ రాష్ట్రంలో బిఆర్ఎస్ లు వారసత్వ కుటుంబ పార్టీలని ఒక తరం తర్వాత మరో తరం ప్రజలను




పాలిస్తు దోచుకుంటున్నారని నరేంద్రమోడీకి దోచుకుని దాచుకోవడానికి ఆయన వెనుక వారసులు ఎవరూ లేరని వెల్లడించారు.నీళ్లు,నిధులు,నియామకాల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సంపద అంతా దోచుకున్నారని ఎద్దేవా చేశారు.ఖమ్మం ప్రజలు కచ్చితంగా కాషాయ జెండా ఎగురవేసి మోడీ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు మార్తినేని ధర్మారావు, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తక్కిళ్ళపల్లి రవీందర్ రావు, వాసుదేవరావు,జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డీ,జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,బజ్జూరి మల్లారెడ్డి,శ్యామ్ రాథోడ్,గడ్డం వెంకటేశ్వర్లు,బొడ్డుపల్లి ప్రసాద్, మంద చంద్ర శేఖర్,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ బిడ్డగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

– బీసీల మద్దతు నాకే వుంది ..పాలమూరులో గెలిచి చూపిస్తా..!

– పార్లమెంటు సీటు కోసం ఢిల్లీలో చక్రం తిప్పుతున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్.!!

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
తెలంగాణ రాష్ట్రంలో బిసిల ఓటు బ్యాంకు అత్యధికంగా కలిగిన పార్లమెంటు నియోజకవర్గాలలో మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానం ఒకటి. ఈ స్థానం నుంచి పోటీ చేసి బిజెపి ఖాతాలో పాలమూరు విజయాన్ని చేరుస్తానని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పార్టీ అధిష్టానం వద్దధీమా వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీలో మకాం వేసి పార్లమెంటు టికెట్ తనకే వచ్చేలా పార్టీ పెద్దల వద్ద పట్టువీడని సంకల్పంతో కృషి చేస్తున్నట్లు తెలుస్తుంది. అమిత్ షా ను కలిసి పార్టీ పెద్దల అండదండలు తీసుకుని పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగేందుకు ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తున్నాడు. ప్రస్తుతం పాలమూరు పార్లమెంటు ఎన్నికల బరిలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ ఆముదాలపాడు జితేందర్ రెడ్డిలు పోటీపడుతున్నారు. డీకే అరుణ ఇప్పటికే పార్టీ నాయకులతో కలసి పలు కార్యక్రమాలతో పాటు విజయ సంకల్ప యాత్ర లో విస్తృతంగా పర్యటించి పార్లమెంటు బరిలో నేనున్నానంటూ సంకేతాలు ఇచ్చింది. అంతే కాకుండా తనకంటూ ప్రత్యేకంగా పార్లమెంటు ఎన్నికలే లక్ష్యంగా జిల్లా కేంద్రంలో ఓ కార్యాలయాన్ని సైతం ఎర్పాటు చేసుకుంది. పార్లమెంటు బరిలో బిజెపి అభ్యర్థిగా నిలిచి గెలిచి కేంద్ర క్యాబినెట్లో మంత్రి పదవిని ఆశిస్తూ ముందుకు సాగుతోంది. గత రెండు పర్యాయాలు పార్టీ సూచన మేరకు పార్టీ విధానాలకు కట్టుబడి ఎంపీ సీటును సైతం వదులుకొని అధిష్టానం చూపించిన, అప్పుడప్పుడే టికెట్ల కోసం పార్టీలో చేరిన అభ్యర్థులకు తన శక్తివంచన లేకుండా ప్రచారం చేసి పార్టీ పరువు ప్రతిష్టలకు భంగం కలగకుండా ముందుకు సాగుతున్న బండారి శాంతి కుమార్ ఈసారి ఖచ్చితంగా తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధిష్టానం వద్ద తనకున్న పలుకుబడిని ఉపయోగించుకుని పార్లమెంటు సీటు కోసం పట్టుబట్టాడు. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని, పార్టీలో బీసీలకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ఎన్నికలలో ప్రచారం చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేసిన భారతీయ జనతా పార్టీ అధిష్టానం రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఖచ్చితంగా బీసీలకు పెద్దపీట వేస్తుందనే ఆశాబావంతో బీసీ అభ్యర్థిగా పార్లమెంటు స్థానానికి పోటీ చేసేందుకు గట్టి పట్టుదలతో బండారి శాంతి కుమార్ వున్నాడు. ఈసారి ఏదేమైనా తగ్గేదే లేదంటు, ఎవ్వరి బుజ్జగింపులకు, ప్రలోభాలకు లొంగకుండా ఖచ్చితంగా పార్లమెంటు బరిలో నిలుస్తాననే ధీమాతో ఇన్ని రోజులు స్థానికంగా మద్దతు కూడగట్టుకుని ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీ వేదికగా పావులు కదుపుతున్నాడు. బీసీల ఓటు బ్యాంకు అధికంగా ఉన్న పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం లో ఎ పార్టీ అయినా ముందుకు వచ్చి బీసీ అభ్యర్థులకు టికెట్ ఇస్తే బీసీ సామాజిక వర్గం నుంచి భారీ మెజార్టీతో వారిని గెలిపించుకుంటామని ఇప్పటికే కొన్ని సంఘాలు ప్రకటించడం జరిగింది. ఈ విధంగా లోలోపల బీసీ సామాజిక వర్గం నుంచి తన మద్దతును కూడగట్టుకుంటూ శాంతి కుమార్ పార్లమెంటు ఎన్నికల బరిలో నిలవడం ఖాయమని పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు.



## పిలిస్తే పలికే మల్లురవి కే నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వాలి : టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రటరీ ఈ. రాములు

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ను డాక్టర్ మల్లురవికే ఇవ్వాలని మంగళ వారం ఈ.రాములు టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రటరీ కోరారు. ఎప్పుడు ప్రజలలో వుండి పిలిస్తే పలికే మల్లురవి కే ఎంపీ టికెట్ ఇవ్వాలన్నారు. గత యాభై సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కొసం కృషి చేసిన వ్యక్తి పార్టీ కష్టాల్లో వున్నపుడు కూడా పార్టీకి సేవ చేసిన కుటుంబ వారిది కావున వారికీ ఎంపీ టికెట్ ఇవ్వాలన్నారు. ఎంపీ గా వున్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేశారని కావున నగర్ కర్నూల్ లో అందరికి సూపరిచితుడు, ప్రజల మెప్పు పొందిన వ్యక్తి మల్లురవి. మల్లురవిని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రటరీ ఈ.రాములు, వస్పూల ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ కాంచనపల్లి నర్సింములు, అరేళ్ళ యాదయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకులు, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలుచేయాలి

అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు వర్తిస్తాయి

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

–జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి):
ఎన్నికల కమిషన్ ద్వారా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు ప్రకటన జారీ చేయడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)తక్షణం అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులు , జిల్లా




అధికారులు,మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నియమావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ని పకడ్బందీగా అమలు చేయాలని 24/48/72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఒక అధికారి ఎలాంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను సమర్ధంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అని, ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలను చదవి వాటిని తూ .చ.తప్పకుండా అమలు చేయాలన్నారు.కోడ్ అమల్లోకి వచ్చిన తొలి 24 గంటల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోపల, బయట ఎలాంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, చిత్రాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, క్యాలెండర్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విషయంలో నోడల్ అధికారిగా ఆర్డీవో బాధ్యత వహించాలని చెప్పారు.కోడ్ అమల్లో ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి ఏవైనా సమావేశాలు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలని చెప్పారు.ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత,రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ,రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దు అన్నారు.ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్.ఎస్. టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు.ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే ఆరి.పి.యాక్ట్ 129 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఏవిధమైన ఎన్నికల కోడ్ ను అమలు చేయడం జరిగిందో అదే మాదిరి ఎన్నికల నియమావళిని ఎమ్మెల్సీ ఎన్నికలకు అమలు చేయాలని ఆదేశించారు.ఈ వెబ్ ఎక్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి , పోలీస్ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు,మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పాలమూరు మోదీ బి శాంతికుమార్

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
వేసవి ప్రారంభం కాకముందే తెలంగాణలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి అని. నీటి దాహార్తిని తీర్చుకునేందుకు గద్వాల్ జిల్లా పుల్లికల్ గ్రామ వాసులు 4 ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు అని ముఖ్యమంత్రి ఏ%తీవఋఖత్ష్ట్రఋఖఅబఎబశ్రీఖ% ను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. తప్పుడు వాగ్దానాలు చేస్తూ రాష్ట్ర ప్రజలను లూటీ చేయడంలో బిజీగా ఉన్నారని రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారుతోందని అన్నారు. ఇకపై రాష్ట్రంలోని ప్రతి సమస్యలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తామని తెలిపారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967